S.Ch.V.P.M.R.Govt Degree College
Ganapavaram Eluru District, A.P. 534198 &
DRG Govt. Degree College
Tadepalligudem West Godavari Dt,AP PIN-534166

# తొలకరి



## College E-magazine

## MAY-2023

# EDITORIAL BOARD


## Chief Editors

**Dr.P.Nirmala Kumari**

**Dr.N.VENATESWARA RAO**

## Editors

**Dr.G.Venkata Ramana**

**Dr.S.Goplaiah**

## Sub Editors

Peethala Satya
Alekhya
Sumathi
Angel
Kirla Pallavi
Kakanjali
SharonKeerthana
Dayamani
Jyothi
Maheswari
Renuka
Hemalatha
Vijaya Jyothi
KanaKanjali
Jyotshnasri
Siri
Harika
Ch.Vijaya Jyothi

# మనసుని కదిపే,కుదిపే కథా తొలకరి

ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మానవుడు సగర్వంగా తలెత్తుకొని తిరుగుతాడో

ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మన కలుగుతుందో

ఎక్కడ ప్రపంచం ముక్కలు ముక్కలై ఇరుకు గోడల మధ్య మగ్గిపోదో

అటువంటి స్వేచ్ఛ స్వర్గం లోకి నా దేశాన్ని మేలుకొలుపు తండ్రి అంటాడు ఠాగూర్

ఈ మాసం ఆ మహానుభావుడు పుట్టిన మాసం.

రవీంద్రుడి రచనల్లో భారతీయ ఆత్మ ప్రతిఫలిస్తుంది.

ఆయన సంకెళ్లు పంజరాలు లేని స్వేచ్ఛని కోరుకున్నాడు. ప్రకృతిని పాఠశాలగా భావించాడు. మొక్క నుంచి పక్షి నుంచి, చీకటి నుండి వెలుగు నుండి మనమేం నేర్చుకోవాలో, వాటిని ఏ దృష్టితో చూడాలో అలాంటి చూపును ఆయన రచనల్లో ప్రతిపాదించాడు.

ఆయన అందించిన సాహిత్యం ఇప్పటి తరాలను కూడా ప్రభావితం చేయగలదు. సాహిత్యానికి ఆ గుణం ఉంది.

పాఠకులారా!

ఎప్పటి లాగానే ఈనెల తొలకరి కూడా మన హృదయాలు పెట్టి చూడాలి గాని , మనల్ని కదిలిస్తుంది. కుదుపుతుంది. మనసుల్ని తడుపుతుంది.

సెలవుల తర్వాత కళాశాల ఎలా ఉంటుందో తన మనసులోని భావాలను ఓ యువకుడు వ్యక్తం చేశాడు. మరికొన్ని జానపద కథలు మనల్ని అలరిస్తాయి.

చదువుకుంటూ పోతే పోయేదేమీ లేదు, ఎప్పటికప్పుడు అప్డేట్ కావడం తప్ప

-సంపాదకులు

# విషయ సూచిక

**Cover Page** 1

**Editorial Board** 2

మనసుని కదిపే,కుదిపే కథా తొలకరి 3

**"సెలవుల తర్వాత"–** 4

Nuthangi Gopi తాడేపల్లిగూడెం Bcomరెండవ సంవత్సరండి.ఆర్.జి కళాశాల

**నవయువ కవి గొపాల్ తో మాటా ముచ్చటా…** 5

ఇంటర్వ్యూ: విల్సన్ రావు కొమ్మవరపు

"సూది వైద్యుడు"– 13

**సేకరణ:పి.దేవిబి.కామ్, మొదటి సంవత్సరం డి.ఆర్. జి.,తాడేపల్లిగూడెం**

"చందమామ కథ"– 14

సేకరణ:S. సంధ్యబి.ఎస్సి రెండవ సంవత్సరం, డి.ఆర్.జి తాడేపల్లి గూడెం.

"ముగ్గురూ ముగ్గురే"– 15

సేకరణ:N. మనోహర్బి.ఎస్సి రెండవ సంవత్సరం డి.ఆర్.జి తాడేపల్లిగూడెం

"నెయ్యి – పులగం"– 16

సేకరణ:M. దుర్గా దేవిబి.కామ్ 2వ సంవత్సరం డి.ఆర్.జి తాడేపల్లిగూడెం.

"బోడి రూపాయి"– 17

సేకరణ:వైష్ణవిబి. ఎస్సి మొదటి సంవత్సరం డి.ఆర్.జి తాడేపల్లిగూడెం

"చింతకాయంత చిన్నోడు కథ"– 18

సేకరణ : నీలవేణి బీఎస్సీ, మొదటి సంవత్సరం డి.ఆర్.జి, తాడేపల్లిగూడెం

"ఉల్లిగడ్డ కథ"– 19

సేకరణ:R. రమా దేవి బీకాం, రెండవ సంవత్సరం DRG–GDC, తాడేపల్లిగూడెం

**"నక్క – సింహం"–** 20

**సేకరణ: K. అశోక్ ,బీకాం, DRG_GDC, తాడేపల్లిగూడెం.**

తెలివైన చిలక– 23

సేకరణ:జి.నగేష్ ,బి.ఏ రెండవ సంవత్సరం,DRG GDC,తాడేపల్లిగూడెం

**మిరియాలబుడతదు–** 23

సేకరణ:P. సౌమ్యBHC, రెండవ సంవత్సరం,తాడేపల్లిగూడెం

**రవీంద్రనాథ్ ఠాగూర్–** 24

**Collected by Dr.Gundluru VEnkata RAmanaLecturer in Telugu**
S.Ch.VPMR Govt.Degree CollegeGanapavaram,WG Dt-AP

**Important days of May 2023: International/World-** 28

Collected by Dr.G.Venkata Rao, Lecturer in Social Work
S.Ch.VPMR Govt.Degree College,Ganapavaram,WG Dt-AP

## "సెలవుల తర్వాత"

– Nuthangi Gopi తాడేపల్లిగూడెం Bcomరెండవ సంవత్సరండి.ఆర్.జి కళాశాల

సెలవులు ముగిసాయి,
కళాశాలకు వెళ్లాను,
ఎలక్ట్రానిక్ గడియారంలా,
గంట గంటకు బాబాయ్ కొట్టే,
గంట నన్ను పిలుస్తుంది,
గేటుకు ఉన్న,
రెండు చేతులు లాంటి రెక్కలు,
నన్ను ఆహ్వానిస్తున్నాయి,
తొక్కిన త్రోవ నన్ను,
ఉత్సహంగా ముందుకి తోస్తుంది,
వెయ్యి కళ్లతో విద్యార్థుల కోసం,
దిగులుగా చూస్తున్న చెట్లఆకులు,
మేము విడుదల చేసిన,
కార్బన్ డై ఆక్సైడ్ తో,
చెట్లు అన్ని అద్భుతంగా,
నృత్యాలు చేస్తున్నాయి,
కళాశాలలోని కుళాయి ఎవరు లేక,
ఒంటరిగా కన్నీరు కారుస్తుంది,
బాత్ రూమ్ లో,
నా సేహ్నితులతో గీసిన బొమ్మలు,
గత చరిత్రను గుర్తుచేస్తున్నాయి,
దూరమైన కుటుంబాన్ని,
కలుసుకున్నంత ఆనందంగా,
సేహ్నితులను కలిసాను,
క్లాసు రూమ్ అంతా కూడా,
గత జ్ఞాపకాలను చూపిస్తుంది,
నల్ల బోర్డు మీద ఉన్న తేదీ,
పోయిన నెలనే మోస్తుంది,
బుద్ధుడు బోధించిన పాఠాలు,
అధ్యాపకులు బోధించిన,
పాఠాలు గుర్తుకొస్తున్నాయి,
ఇంకా ఎన్నో తిరిగిరాని,

మరుపురాని, చిలిపితనపు,/ జ్ఞాపకాల గనిలా కనబడుతుంది.

# నవయువ కవి గొపాల్ తో మాటా ముచ్చటా...

ఇంటర్వ్యూ: విల్సన్ రావు కొమ్మవరపు 89854 35515

విశాలాక్షి సంపాదకులు ఈతకోట సుబ్బారావు గారికి, ఇంటర్వ్యూ చేసిన కొమ్మవరపు విల్సన్ రావు గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. వసంతకాలం ఎవరికోసమో ఎప్పుడుబడితే అప్పుడు రాదు.అది వచ్చినప్పుడు మనస్ఫూర్తిగా ఆహ్వానించి ఆ కాలపు పరిమళాలు ఎంజాయ్ చేసేవాడే భావుకుడు.సరిగ్గా అలానే తనను వెతుక్కుంటూ వచ్చే ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ సాహితీ జీవనయానం చేస్తున్న సృజనశీలి యువకవి,సాహితీ విమర్శకులు సుంకర గోపాలయ్య ఉరఫ్ గోపాల్.కవితాతత్వం తెలుసుకుని ప్రతి అక్షరాన్ని తూకం వేసి మరీ మంచి కవిత్వం పండిస్తున్నవాడు. భావచిత్రాలు,పదచిత్రాలు,వర్ణచిత్ర సమ్మిశ్రితాలు వీరి కవిత్వంలో విరివిగా విరబూస్తాయి.కవితా వస్తువుపట్ల స్పష్టత, అవగాహన, ప్రత్యేక శ్రద్ధతో కూడిన శైలీ విన్యాసం వీరి బలం. సమస్త మానవోద్వేగాలను దుఃఖిత స్వరంతో కవిత్వం రాసే తీరు అబ్బురపరుస్తుంది. సాహిత్య వ్యాసాలూ అంతే. చదువు విశిష్టత తెలిసినవాడు. శ్రమతత్వంతో కూడిన పట్టుదల,దేనినైనా ఎలాగైనా సాధించాలనే తపన..జీవితంలో వీరు ఎదిగిన తీరునుబట్టి చూపుతుంది.వీరి సృజనను పాఠకులు విస్తృతంగా చదువుతున్నారంటేనే అది తన విస్తృతాధ్యయనం,ప్రతిభ కారణం అనవచ్చు. పోయినేడాది వచ్చిన వీరి కవితా సంకలనం " మా నాయిన పాట" ను సాహితీ లోకం అక్కున చేర్చుకుంది. రెండవ ముద్రణకు కూడా నోచుకుంది.

సాహితీసమాజంలో 'పట్టు'పరిశ్రమ ప్రబలంగా పెంచి పోషింపబడుతున్న నేటి కాలంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కవిత్వాన్ని గానీ, కథను గానీ తనదైన విభిన్న కోణాల్లో పరిశీలించి, ప్రాపంచిక దృక్పథంతో సమగ్రంగా విశ్లేషించి రాసిన వీరి సాహిత్య వ్యాసాలే సాహిత్యం పట్ల వీరికున్న నిబద్ధతకు తార్కాణాలు. ఇటీవలి కాలంలో వీరు రాసిన కవితలను,వ్యాసాలను చదివిన పాఠకులు తమను తాము ఆ సాహిత్యంలో ఐడెంటిఫై చేసుకుంటూ ఈ యువకవిని అభినందించటం కూడా గమనార్హం. ప్రసంసార్హమైన తన కవిత్వం, సాహిత్య వ్యాసాలు, స్నేహ తత్వం ఈ ముఖాముఖికి పురికొల్పి, యువకవి సుంకర గోపాల్ ను విల్సన్ రావు కొమ్మవరపు ఇలా మీ ముందుకు తీసుకువచ్చారు.

స్పష్టత,సాంద్రత కవిత్వానికి కవల పిల్లలు–సుంకర గోపాల్కవిత్వం ఒక కళాత్మక రూపం: సుంకర గోపాల్

**1.మీ కుటుంబ నేపథ్యం.**

మా ఊరు ఓజిలి రాచపాలెం. జిల్లాల వికేంద్రీకరణ తర్వాత అది తిరుపతి జిల్లాగా మారింది. గతంలో నెల్లూరు జిల్లాలో ఉండేది .మా నాన్న సుంకర కృష్ణయ్య, అమ్మ పేరు నారాయణమ్మ. ఎప్పుడైనా తాగినప్పుడు మా నాన్న వీధి బాగోతాల్లోని దరువులు, రగడలు వాడేవారు.అలాగే ఆయన దాదాపు 20 సంవత్సరాలుపాటు ఊరూరా తిరుగుతూ వీధి బాగోతాల్లో చురుగ్గా పాల్గొనేవారు. మా ఇంటికి ఊళ్ళో పురాణాల పట్ల, కథల పట్ల ఆసక్తి కలిగిన వాళ్ళు వచ్చేవాళ్ళు. వాళ్లను కూర్చోబెట్టుకొని మహాభారత ఘట్టాలు రామాయణ ఘట్టాలు మా నాయన చెప్తుండగా అనేకసార్లు నేను విన్నాను. మేము మొత్తం ఐదు మంది సంతానం. ఒక అక్క, ముగ్గురు అన్నలు చివరగా నేను. ప్రస్తుతం నేను తాడేపల్లిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖకు అధిపతిగా పనిచేస్తున్నాను. నా భార్య ఆసిఫా. నాకు ఇద్దరు పిల్లలు. శ్రీకృష్ణప్రియ ,అగస్త్య.

**2. బోధన వృత్తిలో సౌకర్యంగా ఉన్నారా?**

బోధనావృత్తి సంతృప్తికరంగా సాగుతోంది. వృత్తి, ప్రవృత్తి ఒకటే కావడంతో తెలుగు సాహిత్యం పట్ల పిల్లలకి మక్కువ కలిగించే అనేక కార్యక్రమాలు కళాశాల స్థాయిలో నిర్వహిస్తున్నాను.ఉత్తరాల పోటీ, నాకు నచ్చిన పుస్తకం, కళాశాల స్థాయి విద్యార్థులతో రాష్ట్రస్థాయిలో సెమినార్లు నిర్వహించడం, పిల్లల చేత జానపద గేయాలు,కథలు సేకరింపజేయడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నాను.

**3.మొదట పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి ఇప్పుడు డిగ్రీ కాలేజీలో తెలుగు శాఖ అధ్యక్షులుగా వున్నారు. ఈ మొత్తం ప్రయాణంలో బోధనకు, పోటీపరీక్షలకు, సాహిత్య సృజనకు సమయాన్ని ఎలా సమన్వయం చేశారు.?**

2008లో నేను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించాను.అప్పటికే తెలుగు సాహిత్యం పట్ల మక్కువ ఉంది. డాక్టర్ రాధేయగారి పరిచయం,మిత్రుడు సునీల్, సిద్ధార్థల సహచర్యంతో సాహిత్యంతో బలమైన బంధం ఏర్పడింది. అలాగే నా సహచరి ఆసిఫా ఇంటిని నిర్వహించడంలో అన్ని బాధ్యతలు తానె చూసుకోవడంతో నేను సాహిత్యం చదవడానికి ఎక్కువ అవకాశం ఏర్పడింది. హైస్కూల్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొందినా, డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా ఉద్యోగం వచ్చినా పరీక్ష కోసం అంటూ ప్రత్యేకంగా సమయం కేటాయించి చదివిన సందర్భాలు లేవు. సాహిత్యం ఎప్పుడూ నాకు దూరం కాలేదు. దూర విద్యలో డిగ్రీ, పీజీ పూర్తి చేశాను. ఆ సందర్భంలో ఆయా విశ్వవిద్యాలయాల ద్వారా విద్య, పాఠ్యపుస్తకాలన్నీ చదవడం జరిగింది. పరీక్షల కోసమని ప్రత్యేకంగా పాఠశాలకి సెలవులు పెట్టిన సందర్భాలు కూడా లేవు. సాహిత్యం చదివే కొద్దీ మనలో సృజన శక్తి పెరుగుతూ ఉంటుంది. నేను ఎక్కువగా కవిత్వంతోపాటు కథా సాహిత్యాన్ని విస్తృతంగా చదివాను.పోటీ పరీక్షల విషయానికి వస్తే, ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూనే ఉన్నాను.

**4. ఇప్పటిదాకా ఎన్ని కవితలు,ఎన్ని వ్యాసాలు రాశారు.ఎన్ని ప్రచురితమైనాయి.**

ఇప్పటివరకు 200 వరకు కవితలు రాసి ఉంటాను .అయితే కొన్ని లేవు. కొన్ని తర్వాత కాలంలో ముందు రాసినవి నచ్చకపోవడంతో పక్కన వేసేయడం చేసాను. వ్యాసాలు 70 వరకు ఉంటాయి.అందులో 40 ప్రామాణికం అనుకున్న వ్యాసాలను త్వరలో పుస్తక రూపంలో కూడా తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాను. ఇప్పటివరకు 60 వ్యాసాలు వరకు ప్రచురితం అయ్యాయి.అందులో 30 వరకు పరిశోధనాత్మక వ్యాసాలు ఉన్నాయి. వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణలు చేసినవి ఉన్నాయి. అలాగే సాహిత్య పత్రికల్లో కథ మీద,కవిత్వం మీద రాసిన వ్యాసాలు కూడా ఉన్నాయి.

**5.మీ కవిత్వంలో జీవిత మూలాలకు సంబంధించిన అనుభవాలు,భాష ఎక్కువగా కనిపిస్తుంది.దీనిపై మీ స్పందన?**

మనలో సృజన శక్తికి మూలం మన వేర్లు. మన వేర్లు ఏ నైసర్గిక ప్రాంతంలో ఉన్నాయి అనేది మన కవిత్వంలో,కథలో అనుకోకుండా ఆ నీడ ప్రవేశిస్తుంది. పుట్టుకతోనే గ్రామీణ నేపథ్యం బలంగా ఉండడం కారణంగా అటువంటి భాష ఆ నుడికారము నా కవిత్వంలో సునాయాసంగానే ప్రవేశించింది. అలాగే ఒక తాత్విక నేపథ్యం కూడా వచ్చింది.

**6.కొత్తకొత్త పదచిత్రాలను సృష్టించడంలో మీరు సిద్ధహస్తులు అంటాను. ఉదాహరణకు: నిద్రగది, చినుకుపిట్ట, దిగులుగూడు, స్నేహపుజెండా, ఎడారి గుండె, గాలినోరు ఇలా. అలవోకగా ఇలా ఎలా సృష్టిస్తారు. దీని వెనుక మీ సాధన వివరాలు?**

ఇది మీరు మచ్చుకు కొన్ని ఉదాహరణ ఇచ్చినప్పటికీ ఇంకా చాలా పదచిత్రాలు, పదబంధాలు అలవోకగా నా కవిత్వంలో వచ్చాయి.ఇవి అనుకొని, ముందుగా నిర్ణయించుకొని చేసుకున్న సాధన అయితే కాదు.

ఒకకవితరాస్తున్నప్పుడు అందులో గుప్తంగా నిర్మాణం జరిగి వాటంతట అవే బయటకు వచ్చినటువంటి పదాలే కానీ లెక్కలేసుకొని రాసిన పదాలు అయితే కాదు.

**7. మీ సృజన 'మా నాయిన పాట' కవితా సంపుటిలోని కవితలు "యాభై ఏళ్ళ వానకి, కథ కావాలి, ఉప్పొంగవే,మా నాయిన పాట, ఆకలిపాట"గొప్పకవితలుగా చెప్పుకోవచ్చు. ఈ కవితల నేపథ్యం చెబుతారా.**

'యాభై ఏళ్ల వానకి' అనే కవిత తణుకులో కొప్పర్తి గారిని చూడ్డానికి వెళ్ళినప్పుడు అక్కడి నుంచి బయలుదేరిన తర్వాత ఇంటికి రాగానే రాసుకున్న కవిత. ఆయన కవిత్వం అంటే నాకు చాలా ఇష్టం. అక్కడి నుంచి బయలుదేరేటప్పుడు ఆయన నాకు ఒక ఖాళీ డైరీ ఇచ్చి ఈ డైరీ అంతా కవిత్వం రాయమని కోరాడు. ఆ మాట చాలా హత్తుకుంది.

'కథ కావాలి' అనే కవిత జానపద కథల నేపథ్యంలో వాటిని తిరగేసి చూడటం అని ఆలోచన నుంచి పుట్టిన కవిత. దానికి సమకాలీన దేశ,కాల పరిస్థితుల్ని చేర్చడంకోసం ముగింపులో చేరిన వాక్యం ఆ కవితకి మరింత బలాన్ని ఇచ్చింది.

'మా నాయిన పాట' అనేది నా జీవిత నేపథ్యం నుంచి వచ్చిన కవిత. అయితే ఈ కవిత కూడా అందులో విప్లవ భావాల్ని పొందుపరచడం అనేది అప్రయత్నంగానే జరిగింది. అందరికీ అందుబాటులో ఉండాల్సిన పంచభూతాల మీద ఎవరిదో పెత్తనం రావడంలో ఉద్దేశం ఏమిటి అనే ప్రశ్న వేసుకున్నప్పుడు ఆ కవిత పుట్టింది.

మా ఊరికి పది కిలోమీటర్ల దూరంలో ఉండే స్వర్ణముఖి నదిలో నీళ్లు నిండుగా ఉండడం నేనెప్పుడూ చూడలేదు. ఆ ఎండాకాలం నేను ఆ వంతెన మీద వెళ్తున్నప్పుడు ఎక్కడా నీటి చెలిమే కనిపించని నది దుస్థితిని చూసి మూడు నిమిషాల్లో రాసుకున్న కవిత 'ఉప్పొంగవే'.

'ఆకలి పాట' అనే కవితలో రోజు మనం చూసే దృశ్యాలె అయినప్పటికీ చివర్లో "ప్రపంచ పటం నిండా ముడతలు పడ్డ పేగులు ఆనవాళ్లు" అనే వాక్యం అందులో నాకు చాలా బాగా నచ్చిన వాక్యం. ప్రపంచపటంలో భారతదేశ పటాన్ని చూస్తున్నప్పుడు ఆ మ్యాప్ లో గీతలు గుర్తుకొచ్చి ఆ వాక్యం రాయగలిగాను.

**8. మీ కవిత్వంలో ప్రముఖుల వాక్యాల ఉటంకింపులు గమనించాను.ఉదా: 'ఏం పిల్లడో ఎల్దమొస్తవా', 'తరలిరాద తనే వసంతం'.ఇలాంటి వాక్యాలు చెవులకు సోకగానే ఏదో తెలియని ఆనందం.ఒక కవితలో ఇలా ఉటంకింపులు చేసి ఆ వాక్యాలు రాసిన కవులను గుర్తు చేయడం ఉల్లేఖనా శైలి అనవచ్చునా.**

ఉల్లేఖన శైలి అనను కానీ వాటి ప్రభావం లేదా మన ముందున్న రచయితల ప్రభావం, రచనల ప్రభావం మన మీద ఖచ్చితంగా ఉంటుంది. ఆయా కవితల్లో అవి అప్రయత్నంగా వచ్చిన వాక్యాలే కానీ అవి నేను తెచ్చి పెట్టలేదు.ఆ కవితకు అవి అవసరం అనుకుంటే ఆ భాషను, ఆ వాక్యాన్ని,ఆ స్వరాన్ని కవితే తెచ్చుకుంటుంది.

**9. మీ కవిత 'ఖాళీ అయిన ఇల్లు' లో ముగింపు వాక్యంలో 'ప్రతి ఇంట్లోనూ ఒక సముద్రముంటుంది/దాటేయడానికి/పడవల్లాంటి మనుషులు కావాలి' అన్నారు. సముద్రం ప్రవాహరహితమైనది. పైగా పడవలో సముద్రపు ఆవలి ఒడ్డుకు చేరడం దాదాపు అసాధ్యమే. ఏ ఇంట్లోనైనా జీవనమంటే సుఖదుఃఖాల సమాహారమే కదా! అటువంటప్పుడు 'ఒక సుఖదుఃఖాల నది ఉంటుంది' అని అంటే 'పడవ,నది' పదాలతో సమన్వయం బాగుంటుందేమో కదా.ఏమంటారు.**

ఖాళీ అయిన ఇల్లు అనే కవిత చాలా మందికి నచ్చిన కవిత. ఇప్పటికీ చాలామంది నాకు ఫోన్లు చేస్తూ ఉంటారు. పడవ అనే పదాన్ని నదిలో వెళ్లే పడవ అని నేను అనుకోలేదు. ఓడ అనే పదం వాడవచ్చు. కానీ ఇప్పటికీ పల్లెటూర్లో కానివ్వండి, జాలర్లు కానివ్వండి, సముద్రం మీద వెళ్లే దాన్ని పడవే అని సంబోధిస్తుంటారు. అందువల్ల ఇక్కడ పడవ అనే పదం వాడడం నాకు సమంజసంగానే అనిపించింది. ప్రతి ఇంట్లోనూ సముద్రం ఉంటుంది అనే వాక్యం నేనేమీ

కొత్తగా చెప్పిన వాక్యం కాదు సముద్రాన్ని, సంసారాన్ని ఈదడం కష్టం అన్న నానుడి లోంచి తీసుకున్న వాక్యమే. కాబట్టి సముద్రం లాంటి సంసారాన్ని దాటడం కోసం ఆ ఇంట్లో మనుషులు పడవ లాగా ఉండాలి అని చెప్పడమే నా ప్రధాన ఉద్దేశం.

**10.socio political poetry పై మీ అభిప్రాయం.**

కవి ఆ కాలపు సాంఘిక,రాజకీయ జీవితాన్ని తన కవిత్వంలో ఖచ్చితంగా రికార్డ్ చేయాల్సిందే.తన సాహిత్యం ద్వారా ప్రజల్ని చైతన్య పరచాలి. తన రచనలలో సామాజిక చిత్రణ ఉండాలి. రాజ్యం చేసే వ్యాపారాన్ని, కుట్రని కవి ఖచ్చితంగా ప్రశ్నించాలి. 'మా నాయిన పాట', 'పక్షుల సభ' అనే కవితలను, 'వాళ్లు' అనే కవితలోను, 'కురుస్తున్న దుఃఖం' అనే కవితలోను నేను ఇలాంటి ప్రయత్నం చేశాను..

**11. కవిత్వంలో స్పష్టత,సాంద్రత,నిర్దిష్టత అవసరత గురించి వివరిస్తారా?**

కవి ఏ భావంతో రచన చేశాడో, అదే భావన ఎలాంటి అయోమయం లేకుండా పాఠకుడిలోకి వెళ్ళడం స్పష్టత. అమూర్త భావాలను కాకుండా మూర్త భావనలతో కూడినది నిర్దిష్టత. లోతు, చిక్కదనంకి చెందినది సాంద్రత. ఇవి మూడు కూడా కవిత్వ నిర్మాణానికి చెందినవి. అంతే కాకుండా రచన పట్ల ఉన్న దృక్పథం కూడా నిర్థిష్టతలోకి రావచ్చు.

**12.మీలో మీరు కవిని ఇష్టపడతారా? విమర్శకునిగా ఇష్టపడతారా?**

నాలోకి నేను చూసుకున్నప్పుడు కవిగానే నాకు చాలా ఇష్టం అనిపిస్తుంది. అప్పుడప్పుడు కొన్ని వాక్యాలను తిరిగి చదువుకున్నప్పుడు ఈ వాక్యాలు నేనే రాశానా అన్న సంభ్రమం కూడా కలుగుతుంది. విమర్శకుడు అన్న పెద్ద మాటనే నేను ఒప్పుకోను కానీ ఇప్పుడిప్పుడే కథల్ని, కవితల్ని లోతుగా కొత్త చూపుతో చూడాలనే భావన కలుగుతూ ఉంది.

**13.నేడు కథ,కవిత్వంతోపాటు విరివిగా ప్రచురించబడుతున్న సాహిత్య వ్యాసాల సంపుటులను విమర్శనా వ్యాసాలుగా పరిగణించవచ్చా? అసలు విమర్శకు, పరామర్శకు,సమీక్షకు తేడా ఏమిటి ?**

సమీక్ష అంటే దగ్గరగా చూడడం. సమీక్ష ఆత్మీయంగా ఉంటుంది. ఒక రచనను.. సమీక్ష పాఠకుడి దగ్గరికి తీసుకు వెళుతుంది. కానీ విమర్శ అంటే బాగోగులను నిర్ణయించడం. విమర్శ పాఠకుడిని రచన లోపలికి తీసుకెళ్తుంది. అయితే ఇప్పుడు పుస్తకాన్ని సమీక్షిస్తూ రాసిన వ్యాసాన్ని కూడా విమర్శలో భాగంగానే మనవాళ్లు చూస్తూ ఉన్నారు. నాలుగు పుస్తకాల సమీక్షలు రాసిన వాళ్ళు కూడా విమర్శకుడు అనే ట్యాగ్ తగిలించుకుంటున్నారు. విమర్శకుడు ఏదైనా ఒక కొత్త ప్రతిపాదన చేయగలగాలి. కవితలోగానీ, కథలోగానీ మరెవరో దర్శించని కొత్త చూపును చూడగలగాలి. తనదైన సైద్ధాంతిక భావాలని నిరూపించగలగాలి. విమర్శకుడికి చాలా లోతైన చూపు,అన్వేషణ, నిగ్రహం ఉండాలి. విమర్శలో వివేచనతో కూడిన ఉపదేశం, నిజాయితీతో కూడిన శ్లాఘనీయం ఉండాలి. విమర్శలో దోషాలు ఒక్కటే కాదు. దోషరహితంగా ఎలా ఉండాలో కూడా చెప్పాలి.

**14.ప్రస్తుతం మాండలిక భాషలో సాహిత్యం విరివిగా వస్తోంది. మాండలిక భాష వలన ఎటువంటి ప్రయోజనం వుంటుందని మీరు భావిస్తున్నారు? భాషకు,సాహిత్యానికి మాండలికాల వలన ప్రయోజనం ఏమిటి?**

మాండలిక భాషలో కథను చదవడం చాలా బాగుంటుంది.సహజంగా ఉంటుంది. నేనేం అనుకుంటున్నానంటే పైన ఒక ప్రశ్నలో ఉదాహరించినట్టుగానే మనం ఎంచుకున్న వస్తువుకి లేదా ఇతివృత్తానికి కచ్చితంగా ఈ భాష లేదా ఈ మాండలికం అవసరం అనుకుంటే అది తెచ్చుకుంటుంది. అలా రాయగలిగినప్పుడు మాండలికంలో రాసినా కృతకంగా ఉండదు. అదేపనిగా మాండలికంలో నేను కథ రాయాలి, మాండలికంలో నేను కవిత రాయాలి అని

లెక్కలేసుకొని రాస్తే మాత్రం సహజత్వం ఉండదు. మాండలికంలో సహజ సౌందర్యం ఉన్నప్పటికీ మాండలికంలో రాసిన రచనకు వైశాల్యం తగ్గిపోతుంది. ఈ కథను లేదా ఈ కవితను నా మాట లెక్కలో చెప్తేనే బలంగా ఉంటుంది అని నమ్మినప్పుడు సంకోచం లేకుండా మాండలికంలో రచనలు చేయవచ్చు.

**15.రచన స్థాయిని పాఠకుడు అందుకోవాలా లేక పాఠకుడే రచన స్థాయికి ఎదగాలా?**

మీ ప్రశ్నలోనే జవాబు ఉంది. రచయిత ముందు పాఠకుడైనప్పుడు,రచయిత తనలోని పాఠకుడిని సంతృప్తి పరచుకోగలిగినప్పుడు ఇద్దరి స్థాయి ఒకటి అయిపోతుంది. కవికి పాఠకుడికి మధ్య జరిగే రసాయనిక చర్యను మనం ఆల్కెమి అంటున్నాం. రచయిత తన రచన ద్వారా చెప్పదలుచుకున్న భావాలు కచ్చితంగా పాఠకుడికి చేరాల్సిందే.

**16.విమర్శలో మీరు నిలదొక్కుకోవటం మీ సాహిత్యయానంలో ఒక టర్నింగ్ పాయింట్ గా చెప్పుకోవచ్చా?**

నేను గొప్ప విమర్శకుడు స్థాయికి ఎదిగిపోయాను అని అనుకోవడం లేదు. కానీ సమకాలీన సాహిత్యాన్ని నాదైన చూపులో చూడాలని నిశ్చయించుకున్నాను. ఎక్కడ ఓ కొత్త కవి కనిపించినా,ఒక మంచి కథ కనిపించినా నేను ఆ రచనతో ప్రేమలో పడిపోతాను. ఆ ప్రేమని ఒక వ్యాసం రూపంలో రికార్డ్ చేస్తున్నాను. ఈమధ్య శ్రీకాంత్ గురించి ఆంధ్రజ్యోతిలో వచ్చిన వ్యాసం పాఠకుల్లోకి వెళ్ళింది. వందల సంఖ్యలో స్పందించారు. శ్రీకాంత్ గురించి ఆరా తీశారు. అతని కవిత్వం ఎక్కడ దొరుకుతుంది అని అడిగారు. కొందరు అమ్మలు కన్నీళ్ళతో స్పందించారు. అదేవిధంగా మల్లిపురం జగదీష్ కథల మీద రాసిన వ్యాసం, రాసాని కథల మీద రాసిన వ్యాసం, వేణుగోపాల్ ఆల్టర్ ఈగో కథల మీద రాసిన వ్యాసం ఇవన్నీ కూడా నాదైన ఆలోచనలతో రాసిన వ్యాసాలు. అలాగే తెలుగు వెలుగులో 'ఒక పచ్చని శ్వాస కోసం' అనే పేరుతో రాసిన పర్యావరణ వ్యాసానికి అద్భుతమైన స్పందన వచ్చింది. నేను సాహిత్య రంగంలో ఉన్నాను కాబట్టి నా ముందు తరాన్ని,నాతో ఉన్న తరాన్ని పరిశీలించడం, బేరీజు వేసుకోవడం నేను చేస్తున్న పని.

**17.నేడు తెలుగులో ఏ సాహిత్య ప్రక్రియ నుంచి ఉత్తమశ్రేణి సాహిత్యం వెలువడుతోందని భావిస్తున్నారు? ఎటువంటి రచనను ఉత్తమశ్రేణి సాహిత్యంగా భావిస్తారు?** ఈనాడు తెలుగు సాహిత్యంలో కథా సాహిత్యం నుంచి గొప్ప రచనలు వస్తున్నట్టుగా నేను భావిస్తున్నాను. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి కథలు వెలువడుతున్నాయి. మంచి కవిత్వం ఉన్నప్పటికీ కవిత్వానికి ఎందుకో రాను రాను ఆదరణ తగ్గుతూ ఉంది.

**18.మీ నెల్లూరు ప్రాంతం.. ఇటు రాయలసీమ కు అటు మధ్యాంధ్రకు దగ్గరగా ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం కలిగివుండి, ఈ ప్రాంతం నుండి ఎంతోమంది గొప్ప సాహితీవేత్తలు తమ ముద్రలు పదిలపరుచుకున్నారు. మరి సాహిత్యంలో ముఖ్యంగా కవిత్వం,విమర్శలో నెల్లూరుజిల్లా ప్రాంతపు స్థితిని ఆ ప్రాంతవాసిగా మీరు ఎలా చూస్తారు?**

తిక్కన నుండి నా వరకు సింహపురి సాహిత్యం ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంది. కంకంటి పాపరాజు రచించిన ఉత్తర రామాయణం, దువ్వూరు రామిరెడ్డి గారి రచనలు, పట్టాభి గారి తిరుగుబాటు , శేషేంద్ర శర్మ గారి ఆధునిక మహా భారతం, కథా సాహిత్యంలో లెనిన్, మహమ్మద్ ఖదీర్ బాబు ,సన్నాయి వెంకట రమేష్, చంద్రలత, ప్రతిమ, సోలోమన్ విజయ్ కుమార్, కవిత్వంలో పెరుగు రామకృష్ణ,ఈతకోట సుబ్బారావు, ఏటూరు నాగేంద్ర ఇలా నెల్లూరు జిల్లా సాహిత్యం సాగుతూ ఉంది. ఇంకా జాబితా ఉంది. ఏది ఏమైనప్పటికీ నెల్లూరు జిల్లా సాహిత్యం తనదైన ముద్ర వేస్తూనే ఉంది.

**19.ప్రస్తుతం తెలుగు సాహిత్యంలో విమర్శ స్థానం ఏమిటి? వర్తమాన సాహిత్య విమర్శకులలో మీరు ఎవరి విమర్శను ఇష్టపడతారు? కారణం.**

ఇవాళ రచయితలు విమర్శని సహృదయంగా తీసుకునే స్థాయిలో లేరు. ఎవరికీ ఏమీ చెప్పలేని తనం ఒకటి వెంటాడుతూ ఉంటుంది. నాలుగైదు వ్యాసాలు రాసి పేరు పక్కన విమర్శకుడు అని పెట్టుకోవడం పరిపాటి అయిపోయింది. జి.లక్ష్మీ నరసయ్య గారు విమర్శకుడిగా నాకు చాలా ఇష్టం. ఆయన ఈ తరం కవులని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ముందుకు పోతున్నారు. ఆచార్య మేడిపల్లి రవికుమార్ గారు గొప్ప విమర్శకులు. కానీ ఆయన విమర్శకు సంబంధించి ఏ పుస్తకాన్ని వెలువరించలేకపోయారు. ఇప్పటికీ మేము ఆ విషయంలో చాలా బాధపడుతూ ఉంటాము. కొన్ని వందల ప్రసంగాలు ఆయనలా గాల్లో వదిలేశారు. విమర్శ ఏకకాలంలో శాస్త్రం,కళ.

**20."వచన కవిత్వంలో స్మృతి కవిత" శీర్షికతో సాహిత్య పరిశోధన చేశారు.చాలా విస్తృతమైన వస్తువు కదా ఇది. దీనిని ఎంపిక చేసుకోవడంలో ఉద్దేశ్యం ఏమిటి?**

పరిశోధన చేయాలి అనే నిర్ణయం తీసుకున్న తర్వాత ఏ అంశం అయితే బాగుంటుందని నేను మా మిత్రుడు సునీల్ చర్చించుకుని కొన్ని అంశాలను ఎంపిక చేసుకోవడం జరిగింది. అందులో స్ఫూర్తి కవిత్వం మీద పరిశోధన చేస్తే బాగుంటుందని అనుకున్నాము. దీనికి ముందు సిరియాలో అయిలాన్ కుర్తి అనే పిల్లవాడు సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన సంఘటన ఒకటి జరిగింది. ఈ సంఘటన మీద అనేక మంది కవులు స్మృతి కవితలు రాశారు. ఎవరో సంబంధంలేని ఒక బాలుడు సముద్ర తీరంలో అలా నిచ్చేష్టంగా పడి ఉండడాన్ని తెలుగు కవులు స్మృతి కవిత ద్వారా రికార్డ్ చేశారు. ఈ అంశాన్ని నా పర్యవేక్షకులు ఆచార్య మేడిపల్లి రవికుమార్ గారి దగ్గర ప్రస్తావించినప్పుడు ఆయన స్మృతి కవిత మీద పరిశోధన బాగుంటుంది,ముందుకెళ్దాం అని చెప్పడంతో నేను ఆ అంశాన్ని ఇష్టంగానే ఎంచుకున్నాను. ఇందుకోసం దాదాపు 400 కవితా సంపుటాలను పరిశీలించి, అందులో ఉన్న కవితల్ని ఎంచుకోవడం జరిగింది. ఇంకా కొన్ని స్మృతి కవితలు మిస్ అయి ఉండవచ్చు కూడా.

**21. మీ సాహిత్య పరిశోధనకు పర్యవేక్షకులుగా ఆచార్య మేడిపల్లి రవికుమార్ గారి నేతృత్వం ఎలా అనిపించింది?**

సార్ దగ్గర పరిశోధన చేయడానికి కొందరు భయపడతారు. నేను ఇష్టంగానే చేరాను. పరిశోధకుడికి పూర్తి స్వాతంత్ర్యం ఉంటుంది. ఆయన ఎక్కడ కలగచేసుకోవాలో అక్కడే కలగచేసుకుంటాడు. ఏదీ తేలిగ్గా ఒప్పుకోరు. అంటే సమగ్రత, స్పష్టత,ఖచ్చితత్వం ఇవి ఉండి తీరాల్సిందే. ఆయన నోటి ద్వారా ఒక్క మాట వస్తే అది చాలా విలువైందిగా ఉంటుంది. గాల్లో మాటలు ఒప్పుకోరు. ఆకారాలు స్పష్టంగా ఉండాలి. పరిశోధన గ్రంథం చివరి క్షణం వరకు మార్పులు చేస్తారు. కొత్త చూపు ఆయన దగ్గర నుండే వచ్చింది.

**22. మీ సాహిత్య జీవితంలో కొన్ని మరపురాని మధుర స్మృతులు?**

2011 విశాలాక్షి పత్రికలో ప్రచురితమైన నా కవితని చదివి నన్ను నెల్లూరు పురమందిరానికి పిలిపించి నాకు బంగారు పతకం అందించిన యండమూరి వీరేంద్రనాథ్ గారి స్పందన నేను ఊహించని సంఘటన. అలాగే ఆంధ్రజ్యోతి వివిధ పేజీలో కవిత ప్రచురితమైనప్పుడు వందల సంఖ్యలో ఫోన్ కాల్స్ రావడం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది.'24 గంటలు' అనే కవిత చదివి ఓ పెట్రోల్ బంక్ కుర్రాడు ఫోన్ చేయడం, 'ఖాళీ అయిన ఇల్లు' కవిత చదివి అనేక మంది గృహిణులు ఫోన్ చేయడం, నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన 'భర్తీ' అనే కవిత చదివి ఒక వృద్ధుడు కన్నీటి పర్యంతం అవుతూ ఫోన్ చేయడం ఇలా ఎన్నో సంఘటనలు ఉన్నాయి.

**23. శ్రీశ్రీ, సి నా రె, అద్దేపల్లి. ఈ ముగ్గురి సాహిత్యంలో ఎవరి సాహిత్యమంటే మీకు బాగా ఇష్టం.ఎందుకు?**

ఈ ముగ్గురి కవిత్వమూ ఇష్టమే. వీరి కవిత్వం మన సాహిత్యానికి పునాదిగా ఉపయోగపడుతుంది. కానీ ఇప్పటి తరం సాహిత్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించడం, గమనించడం,చదువుకోవడం అంటే నాకు చాలా ఇష్టం. శివారెడ్డి, శిఖామణి ,ప్రసాదమూర్తి ,పాపినేని శివశంకర్ ,కొప్పర్తి గార్ల కవిత్వాన్ని ఇష్టంగా చదివాను. ఈ తరం కవుల జాబితా చాలా పెద్దదే ఉంది.

**24. మీరు చాలా సాహిత్యం చదివారు. మీ సాహిత్య జీవితంలో ఒక కథ, ఒక నవల,ఒక కవిత్వ సంకలనం.. లేధా.. ఏ ప్రక్రియలో అయినా ఒక గ్రంథం చదివాక జ్వరగ్రస్థత లాంటి స్థితి కలిగిన సందర్భం చెబుతారా?**

ఒక్కటని చెప్పలేము గాని చాలా సందర్భాల్లో నేను అలా జ్వరగ్రస్థ స్థితిలోకి వెళ్లడం జరిగింది. కథా సాహిత్యాన్ని నేను చాలా ఇష్టంగా చదువుతానని చెప్పాను కదా. అలా కథ చదివే సందర్భంలో ఆ కథలోని ఒక దృశ్యం కావచ్చు, ఒక సంఘటన కావచ్చు, ఆ కథ ముగింపు కావచ్చు, నా లోపలికి అది వెళ్ళినప్పుడు, నన్ను కదిలించినప్పుడు, కచ్చితంగా నేను అలాంటి స్థితికి గురయ్యాను. ఆ జాబితా చెప్తే చాలా పెద్దది అవుతుంది. చాలా సంఖ్యలో కథలు చెప్పగలను.

**26. మార్క్సిస్టు సాహిత్య దృక్పథాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే ఏ ఏ గ్రంథాలను మీరు సూచిస్తారు?**

మార్క్సిస్ట్ దృక్పథాన్ని అర్థం చేసుకోవడానికి ముందు ప్రకృతిని బాగా పరిశీలించాలని నా నమ్మకం. దాంతోపాటు కార్ల్ మార్క్స్ ని, అమ్మని అలాగే శివ సాగర్ సాహిత్యాన్ని, త్రిపురనేని మధుసూదనరావు గారి విమర్శ పుస్తకాలను అధ్యయనం చేస్తే బాగుంటుందని నేను భావిస్తాను.

**27.రాధేయ గారి పేరుతో మీరు,మీ మిత్రులు సిద్దార్ధ, పెళ్ళూరు సునీల్ నిర్వహిస్తున్న కవితల పోటీని నిలిపేసి,ఒక కొత్త విధానం ద్వారా ఈ ఏడాది 'రాధేయ పురస్కారం' ప్రకటించారు. ఈ విధానం అమలు చేయడం ద్వారా మరో ఇద్దరు ఉత్తమ కవితకు పురస్కారం కోల్పోతున్నారు కదా.దీనిని మీరు ఎలా సమర్ధించుకుంటారు. కొత్త విధానం ఎలా,ఏ పద్ధతిలో చేస్తున్నారు?**

2011లో ప్రారంభించిన డాక్టర్ రాధేయ కవితా పురస్కారాన్ని 2022 వరకు కవితల పోటీలు నిర్వహించడం ద్వారా విజేతల్ని ఎంపిక చేస్తూ వచ్చాము. చాలా ప్రామాణికంగా ఎంపిక జరిగేది. ఇప్పటికే ఈ అవార్డు ద్వారా మేము 36 మంది కవుల్ని సన్మానించుకున్నాము. అయితే ఈ సంవత్సరం నుండి ఒక్క కవికే పురస్కారాన్ని ప్రకటించాలని అనుకుని ఆ సంవత్సరకాలంలో ఆ కవి రాస్తున్న కవిత్వము,అతని కాంట్రిబ్యూషన్ ఆధారంగా ఎంపిక చేయాలని నిర్ణయించుకున్నాము. సోషల్ మీడియాలోనూ పత్రికల్లోనూ వచ్చే కవిత్వాన్ని పరిశీలిస్తూ ఎంపిక చేయాలని అనుకున్నాము. ఇంకో ఇద్దరు పురస్కారాన్ని కోల్పోతారు అనే భావన లేదు ఈ పురస్కారాన్ని మేము నిలిపివేయడం లేదు కాబట్టి ఆ ఇద్దరికి భవిష్యత్తులో వచ్చే అవకాశం కచ్చితంగా ఉంటుంది.

**28. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠ్యప్రణాళిక కమిటీలో సభ్యులుగా,సాహిత్యకారుడిగా,సాహిత్యాన్ని బోధించే అధ్యాపకుడిగా నేడు ఎటువంటి సాహిత్యం పాఠ్యపుస్తకాలలో వుంటే బాగుంటుందని భావిస్తున్నారు? ఎటువంటి సాహిత్యానికి మీరు ప్రాధాన్యత నిస్తారు?**

ఈ సంవత్సరం జూన్ నుండి మొదలు కాబోతున్న 9వ తరగతి విద్యార్థులకు కొత్త తెలుగు పాఠ్యప్రణాళికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందులో భాగంగా కొన్ని విప్లవాత్మకమైన మార్పుల్ని తీసుకురావడం జరిగింది. సమకాలీన సాహిత్యం పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించే అంశాలను ఎంపిక చేయడం జరిగింది. అలాగే నూతన పాఠ్య ప్రణాళిక చట్టం ఎన్సిఎఫ్-2005 సూత్రాలు, నూతన జాతీయ విద్యా విధానం- 2020 కి అనుగుణంగా మాతృభాషను చదువుకునే విద్యార్థులకు 9వ తరగతి స్థాయిలో ఎలాంటి పాఠాలు ఉండాలో అలాంటి అంశాల్ని ఎంపిక చేసాము. ప్రతి పాఠము ప్రారంభానికి ముందు ఒక వచన కవితను ఇవ్వడం జరిగింది. అలాగే

ఉపవాచకంలో 14 పాఠ్యాంశాలకు సంబంధించిన ఇతివృత్తానికి అనుగుణంగా ఉండే 14 కథలను కూడా ఎంపిక చేయడం జరిగింది. పాఠాల్లో ఉండే అభ్యాసాలు కూడా వినూత్నంగా ఉండే ప్రయత్నం చేశాము. విద్యార్థులు ఆసక్తిగా పాఠ్య పుస్తకాన్ని హత్తుకుంటారని భావిస్తున్నాము.

## "సూది వైద్యుడు"

**సేకరణ:పి.దేవిబి.కామ్, మొదటి సంవత్సరం డి.ఆర్. జి.,తాడేపల్లిగూడెం.**

ఒక ఊర్లో ఒక సూది ఉండేది.పాపం దానికో రోజు జ్వరం వచ్చింది. ఇన్ని రోజులైనా కొంచెం కూడా తగ్గలేదు.దాంతో అది నీరసంగా కిందామీద పడుతూ వైద్యుని దగ్గరికి పోయింది.వైద్యుడు సూది పడుతున్న బాధను ఏమాత్రం పట్టించుకోకుండా నువ్వే సూదివి,మళ్లీ నీకు ఎక్కడ సూది గుచ్చాలి అని కసురుకున్నాడు.పాపం... ఆ సూది ఎంత బతిమాలిన డాక్టర్ దానికి మందువేయలేదు.

సూది ఏడుస్తు...ఏడుస్తు...తిరిగి ఇంటికి వెళుతూ ఉంటే దారిలో ఒక అరటి తొక్క ఎదురయ్యి సూదిబావ...సూదిబావ... ఎందుకే అలా ఏడుస్తున్నావు. ఏమిటి నీ బాధ అని అడిగింది.సూది జరిగిందంతా పూసగుచ్చినట్టు వివరించింది.అది విని అరటి తొక్క బాధపడుతూ అయ్యో పాపం... జ్వరం వచ్చి నువ్వు ఇంత బాధ పడుతూ ఉంటే సూదిమందు గుచ్చనన్నాడా రా వెళ్లి వాడి సంగతి చూద్దాము అని అంది కోపంగా.

సరే అని సూది,అరటి తొక్కతో కలిసి తిరిగి వైద్యుడు ఇంటికి వెళుతూ ఉంటే దారిలో పేడ అడ్డం వచ్చి సూదిబావ...సూదిబావ...ఎక్కడికి నువ్వు, అరటితొక్క వెళుతున్నారు.ఏమిటి సంగతి అని అడిగింది. అప్పుడు సూది దానికి జరిగిందంతా చెప్పింది. అది విని ఆ పేడ "వాడికి బాగా కొవ్వు ఎక్కినట్లుంది. నేను కూడా నీ వెంట వస్తాను... పద... వాడి అంతు చూద్దాం"అని అది కూడా వాళ్ళతో కలిసి బయలుదేరింది.

అలాగ సూది,అరటితొక్క,పేడ వెళుతూ వెళుతూ ఉంటే దారిలో ఒక చిన్న తేలు పిల్ల ఎదురొచ్చి సూదిబావ... సూదిబావ...ఎక్కడికి నువ్వు,అరటితొక్క,పేడ వెళుతూ ఉన్నారు ఏమిటి సంగతి అని అడిగింది.అప్పుడు సూది దానికి జరిగిందంతా చెప్పింది. అది విని ఆ తేలు "నీకు ముందు వెనక ఎవరూ లేరనే కదా వాడికి అంత ధైర్యం.వాడు ఏమన్నా పెద్ద పాలకుడు అనుకుంటున్నాడా? నేను వస్తాను... చూద్దాం వాడి సంగతి"అని అదికూడా వాటితో పాటు బయలుదేరింది.అలాగ ఆ నాలుగు కలిసి ఆసుపత్రికి చేరుకున్నాయి.కానీ అక్కడ వైద్యుడు లేడు. ఏదో పనుందని బయటకు పోయాడు.సరేనని నాలుగు నెమ్మదిగా లోపలికి వెళ్ళాయి.

కాసేపటికి వైద్యుడు టకటకటకటక నడుచుకుంటూ లోపలికి వచ్చాడు.గుమ్మం ముందు అరటితొక్క సిద్ధంగా ఉంది. చూసుకోక కాలు వేశాడు. అంతే సర్రుమని జారీ దభీమని కిందపడ్డాడు. దెబ్బకు కాలు ఇరిగింది.

అప్పుడు వాడు కుయ్యో మొర్రో అని మొత్తుకుంటూ లేచి, కుంటుకుంటూ...కుంటుకుంటూ... నొప్పి తగ్గడానికి మందులు వేసుకుందామని గూట్లో చెయ్యి పెట్టాడు. ఎప్పుడెప్పుడు గూట్లో చెయ్యి పెడతాడా...ఎప్పుడు ఎప్పుడు వాడి సంగతి చూద్దామా అని ఎదురు చూస్తూ ఉన్న తేలుపిల్ల వెంటనే వాడి చేతి మీద లటుక్కున కుట్టింది. ఆ దెబ్బకు వాడు గిలగిలాలాడుతూ కుర్చీ దగ్గరకు చేరుకున్నాడు.అప్పటికే సూది నిటారుగా దానిమీద నిలబడి ఎదురుచూస్తూ ఉంది.వాడు దాన్ని చూసుకోక అలాగే కూర్చున్నాడు .అంతే అది కస్సున లోపలికి దిగిపోయింది. వాడు బాధతో విలవిలలాడుతూ అబ్బా అని అరుస్తూ నోరు తెరిచాడు.అంతే పైనున్న పేడ దభీమని వాడి నోట్లో పడింది.

# "చందమామ కథ"

సేకరణ:S. సంధ్యబి.ఎస్సి రెండవ సంవత్సరం, డి.ఆర్.జి తాడేపల్లి గూడెం.

చందమామ మీకు తెలుసు కదా... రాత్రివేళ చల్లని వెన్నెలను కురిపిస్తా వుంటాడు.అవును... ఇంతకీ చంద్రుడు మనకి మామ ఎలాగైతాడో మీకేవరికైన తెలుసా... తెలీదా... సరే ఈ రోజు మనం ఆ కథని చెప్పుకుందాం.

పాలసముద్రం లోపల అమృతముందంట. సముద్రమంటే మాటలా...చాలా చాలా పెద్దగావుంటుంది. ఒకరోజు దేవతలు, రాక్షసులు అమృతం కోసం దాన్ని చిలకాలనుకున్నారు. చిలకాలంటే కవ్వం కావాలి కదా...మన ఇంట్లో మాదిరి మామూలు కవ్వమైతే లాభం లేదు.అందుకని వాళ్లు ఎత్తయిన మంధర పర్వతాన్ని తెచ్చారు.సరే పర్వతం అయితే తెచ్చారు కానీ చిలకడానికి అంత పెద్ద తాడు ఎక్కడ దొరుకుతాది. అందుకని పాముల రాజైన వాసుకి అనే పాముని తెప్పించి దానిని తాడు మాదిరి కట్టారు.ఇంకా చిలకడానికి రాక్షసులు ఒక పక్క, దేవతలు ఒక పక్క చేరారు. అంతలో ఒక సమస్య వచ్చి పడింది.

మంధర పర్వతం చాలా బరువు ఉంటుంది కదా! ఆధారం లేకపోతే అది పాలసముద్రంలో హఠాత్తుగా మునిగిపోతుంది... మరి ఎలాగా అబ్బా అని ఆలోచిస్తూ ఉంటే విష్ణు పెద్ద రాక్షస తాబేలు అవతారం ఎత్తాడు. అందరూ కలిసి దాని డప్పు మీద పర్వతాన్ని ఉంచారు.

ఇంకా దేవతలు రాక్షసులు కష్టపడి చిలకడం మొదలుపెట్టారు.సముద్రం లోపల ఎన్నెన్నో విలువైన వస్తువులు ఉన్నాయంట. అవన్నీ ఒక్కొక్కటే పైకి వచ్చేసాయి. కామధేనువు, కల్పవృక్షం, ఐరావతం ఇలాగా ఎన్నెన్నో వచ్చాయి. మనం పూజించే లక్ష్మీదేవి పుట్టిన తర్వాత చంద్రుడు పుట్టాడంట.

అంతలో హాలంహాలం పుట్టింది.హాలహాలమంటే భయంకరమైన కాళకూటవిషం.దాని దెబ్బకి అందరూ మిడతల్లా మాడిపోతున్నారు అంట .అంతలో శివుడు వచ్చి దాన్ని తన కంఠంలో అంటే గొంతులో బంధించాడు.శివుని కడుపులో పద్నాలుగు లోకాలు ఉన్నాయంట. మింగితే అవన్నీ భస్మమైపోతాయని గొంతులో బంధించాడు అంట.ఆ విషం వేడికి శివుని కంఠంనల్లగా కమిలిపోవడంతో... శివుని నీలకంఠుడనీ, ఆ విషాన్ని గొంతులో ఉంచుకొన్నందుకు గరళకంఠుడనీ పిలుస్తూ ఉంటారు.హాలంహాలం పుట్టిన కాసేపటికి అమృతం పుట్టిందంట.

రాక్షసులు వెంటనే అమృతం తీసుకుని పారిపోవాలని చూశారు.కానీ విష్ణువు మోహిని అవతారం ఎత్తి రాక్షసులకు అడ్డం పడి దాన్ని దేవతలకు మాత్రమే దక్కేలా చేశాడు.

ఇదీ కథ.

ఇంతకీ మీకు చంద్రుడు మామ ఎలాగ అవుతాడో చెప్పలేదు కదా!... ఇప్పుడు చెబుతాను వినండి.

పాలసముద్రాన్ని చిలుకుతా ఉన్నప్పుడు లక్ష్మిదేవి పుట్టింది కదా... లక్ష్మీదేవి జగన్మాత అంటే మన అందరికీ తల్లిలాంటిదన్నమాట.లక్ష్మిదేవి తర్వాత పుట్టింది ఎవరు? చంద్రుడే కదా!... అంటే లక్ష్మీదేవికి చంద్రుడు ఏమవుతాడు? తమ్ముడు అవుతాడు... ఇంకా ఇప్పుడు చెప్పండి. మన అమ్మ తమ్ముడు మనకు ఏమవుతాడు? మామే కదా... అర్థమైందా... అందుకే చంద్రుడు మన అమ్మకు తమ్ముడై...మనకు మామై...చందమామ అయ్యాడు.

# “ముగ్గురూ ముగ్గురే”

సేకరణ:N. మనోహర్బి.ఎస్సి రెండవ సంవత్సరం డి.ఆర్.జి తాడేపల్లిగూడెం.

ఒక ఊరిలో ఒక చెవిటి ఆయన ఉండేవాడు.వాడు ఒకసారి ఒక కుంటి మేకను పట్టుకొని పక్క ఊరికి వెళుతూ ఉన్నాడు. నడిచీ నడిచీ బాగా అలసిపోయాడు . దాహం వేసింది. ఎక్కడైనా నీళ్లు ఉన్నాయేమో అని వెతుకుతూ ఉంటే ఒక చెట్టు కింద ఒకడు కూర్చుని కనపడ్డాడు.వాడికి కూడా చెవుడే.

మొదటివాడు చెవిటివాడు.కుంటి మేకతో వాడు దగ్గరకు వెళ్లి “అన్న… ఇక్కడ తాగడానికి నీళ్లు ఎక్కడైనా ఉన్నాయా” అని అడిగాడు.చెట్టు కింద ఉన్నవాడికి ఆ మాట వినబడలేదు. ఎదురుగా ఉన్న కుంటి మేకను చూసి “దాని కాళ్లు నువ్వు విరగొట్టావా” అని అడుగుతున్నాడేమో అనుకుని,”లేదు… లేదు… నేను విరగ్గొట్టలేదు, నాకేమీ తెలియదు” అంటూ ఆ మేకని పక్కకి తోసేసాడు.

అది చూసి వాడు నీళ్ళు ఎక్కడున్నాయో అడిగితే నా మేకను గెంటేస్తావా? ఉండు నీ పని చెబుతాను అంటూ వాన్ని ఠపీమని ఒకటి కొట్టాడు.దాంతో వాడు కోపంగా “నీ మేక కాళ్లు నేను విరగ్గొట్టలేదన్న నన్నే కొడతావా… ఎంత పొగరు నీకు” అంటూ **వాడిని** కూడా ఠపీ ఠపీమని నాలుగు కొట్టాడు.అలా ఇద్దరు జుట్టు జుట్టు పట్టుకుని కిందమీదపడి కొట్టుకున్నారు.కాసేపటికి ఇద్దరు అలసిపోయి ఎవరైనా కనబడితే ఎవరిది తప్పు?ఎవరిది ఒప్పు?చెప్పమని అడుగుదామనుకున్నారు.

అంతలో ఒకడు వాళ్ళవైపు కోపంగా నడుచుకుంటూ రావడం జరిగింది.వాడు అంతకుముందే ఇంట్లో పెళ్ళాంతో బాగా గొడవపడి ఇంటినీ,పెళ్ళాన్ని వదిలేసి ఎక్కడికో వెళ్తున్నాడు. వాడికి కూడా చెవుడే.

వాడిని ఆపి ఆ చెవిటోళ్ళు ఇద్దరులో ఒకడు “అయ్యా… నేను ఇతను మేక కాళ్లు విరగ్గొట్టలేదు.అయినా ఇతను నేనే విరగ్గొట్టానని అంటున్నాడు.ఇదేమైనా మంచి పద్ధతేనా”అన్నాడు.అంతలో రెండవ వాడు”అయ్యా… ఇక్కడ ఎక్కడైనా నీళ్లున్నాయా? అని అడిగాను.ఉంటే వున్నాయి అనాలి,లేకపోతే లేవనాలి. అంతేకానీ నా మేకను తోసేయ్యొచ్చా… నీవే చెప్పు ఎవరిది తప్పో”అన్నాడు.

అప్పుడు ఆ మూడోవాడు కోపంగా”మీరు వంద చెప్పండి… లక్ష చెప్పండి… ఇంక నేను నా పెళ్ళాంతో కాపురం చేయనంటే చేయను.ఏం చేసుకుంటారో చేసుకోపోండి”అని చెప్పుతూ వెళ్ళిపోయాడు.

# "నెయ్యి – పులగం"

సేకరణ:M. దుర్గా దేవిబి.కామ్ 2వ సంవత్సరం డి.ఆర్.జి తాడేపల్లిగూడెం.

ఒక ఊరిలో ఒకడు ఉండేవాడు.వాడికి చిన్నప్పుడే అంటే ఇంకా పేరు కూడా పెట్టకముందే వాళ్ళ అమ్మానాన్న చనిపోయారు. దాంతో అందరూ వాడిని "రేయ్ రేయ్" అని పిలిచేవాళ్లు.వాడు నెమ్మదిగా పెరిగి పెద్దయ్యాక తనలాగే ఎవరూ లేని ఇంకొక ఆమెను చూసి పెళ్లి చేసుకున్నాడు.

పెండ్లయ్యాక గడప దాటి లోపలికి వెళ్లే ముందు మొగుడి పేరు పెళ్ళాం,... పెళ్ళాం పేరు మొగుడు చెప్పాలి కదా! దాంతో వాడి పేరు ఆమెకు తెలియక ఆమె నీ పేరేమి అని అడిగింది.దానికి వాడు ఏమో నాకు తెలియదు.మా అమ్మ నాన్న కూడా చిన్నప్పుడే చనిపోయారు. నాక్కూడా నీలాగే ఎవరూ పేరు పెట్టలేదు అని అన్నాడు.

దాంతో వాళ్ళిద్దరికీ ఎవరు పెట్టకపోతే ఏంటి? మనకు మనమే పెట్టుకుందాం అని అనుకుని ఆమెకు పులగమనీ, వాడికి నెయ్యి అని, వాళ్ల గేదెకు దొంగ అని పేరు పెట్టుకున్నారు. ఆరోజు నుండి వాళ్ళిద్దరూ ఏమే పులగం అంటే ఏంటి నెయ్యి అని పిలుచుకుంటా హాయిగా ఉన్నారు.

ఒకరోజు ఒక దొంగ దొంగతనం చేయడానికి వీళ్ళ ఊరికి వచ్చాడు. వాడు కన్ను వీళ్ళ ఇంటి మీద పడింది. వాళ్లకు ఎవరూ లేరు కదా... దాంతో బంధువు అని చెప్పి మోసం చేసి ఇంట్లోవన్నీ దొంగలించి ఎత్తుకుపోవాలని అనుకున్నాడు.

నెయ్యి పొలం దున్నుతూ వుంటే వెళ్లి "ఏరా బాగున్నావా ఎంత కాలమయింది నిన్ను చూసి...నన్ను గుర్తు పట్టలేదా. నేను మీ అమ్మకు వరుసకు తమ్ముడిని అవుతాను"అంటూ ఏవేవో దొంగ మాటలు, దొంగ సంబంధాలు చెప్పాడు.వాడు అవన్నీ నిజం అనుకుని లేకలేక బంధువు వచ్చాడు అని సంబరపడి "ఇదంతా దున్ని వస్తాను గాని, నువ్వు ఇంటికి వెళ్ళు. ఇంటి దగ్గర పులగం ఉంటుంది అని చెప్పాడు.

పులగం అంటే వాని పెళ్ళామని ఈ దొంగకు తెలియదు కదా! దాంతో ఓహో ఇంట్లో పులగం చేశారన్నమాట అయితే వెళ్లి బాగా మెక్కొచ్చులే అనుకోని సంబరంగా ఇంటికి వెళ్లి జరిగిందంతా చెప్పాడు.ఆమె కూడా నిజంగానే మొగుని తరపు బంధువు అనుకుని కడుక్కోవడానికి నీళ్లు ఇచ్చి కూర్చోవడానికి మంచం వేసి, ఆమాట ఈమాట మాట్లాడుతా ఇప్పుడే తింటారా లేక నెయ్యి వచ్చాక తింటారా అని అడిగింది. నెయ్యంటే ఆమె మొగుడు అని వాడికి తెలియదు కదా! దాంతో పులగంలో నెయ్యి వేసుకుని తింటే కమ్మగా ఉంటుంది అనుకోని "తొందర ఏమీ లేదులే నెయ్యి వచ్చాకే తింటాను" అని అన్నాడు.

కాసేపటికి నెయ్యి ఇంటికి వచ్చాడు.వాడికి ఇంటి బయట గేదె తిరుగుతూ కనబడుతుంది.అది చూసి గట్టిగా పెళ్ళాంతో" ఏమే దొంగను అట్లా వదిలిపెట్టినావే తాడు తీసుకోని తొందరగా రా కట్టేద్దాం" అని అరిచినాడు.

దొంగ అంటే గేదె అని వాడికి తెలియదు కదా!. దాంతో వాడు "అయ్యో బాబోయ్... నేను దొంగతనానికి వచ్చానని వీళ్ళకు తెలిసిపోయినట్లుంది. అందుకే పెళ్ళాంతో తాడు తెమ్మంటున్నాడు" అనుకుని అదిరిపడి వాళ్ళు ఆగు ఆగంటున్నా వినకుండా, వెనక్కి తిరిగి చూడకుండా పారిపోయాడు.

# "బోడి రూపాయి"

సేకరణ:వైష్ణవిబి. ఎస్సి మొదటి సంవత్సరం డి.ఆర్.జి తాడేపల్లిగూడెం.

ఒక ఊర్లో ఒక ముసల్ది ఉండేది.ఆ ముసల్ది చాలా పిసినారిది. పైసా కూడా ఎవరికీ ఇచ్చేది కాదు.ఆ ముసలి దాని దగ్గర ఒక ఇనప పెట్టి ఉండేది.అందులో వంద రూపాయలు ఉండేవి.ప్రతిరోజు సాయంత్రం మంచం పై నుండి పెట్టి కిందకు దించి డబ్బులు అన్ని లెక్కపెట్టుకొని మళ్లి జాగ్రత్తగా పైన పెట్టేది.ఆ ముసలి దానికి ఒక కోడలు ఉండేది.ఆమె కోడలు ఒకరోజు ఇదేమిటి అబ్బా మా అత్త రోజు పెట్టి దించి ఏదో దాస్తుంది అని అనుకుని ఒకరోజు అత్త బయటకు వెళ్ళగానే పెట్టి దించి చూస్తే రూపాయి బిళ్ళలు కనపడినాయి. ఓహో! ఇదా సంగతి అని దొంగతనంగా ఒక రూపాయి బిళ్ళను తీసుకుని బొడ్డులో దాచిపెట్టుకుంది.

సాయంత్రం అత్త వచ్చింది.ఎప్పటిలాగే పెట్టి దించి రూపాయలు చూసుకుంది.అయితే ఒకటి తక్కువ వచ్చింది.ఆమె భయపడి ఇదేమిటబ్బా ఒకటి తక్కువ వచ్చిందని మళ్లీ లెక్క పెట్టింది. ఎన్నిసార్లు లెక్కపెట్టిన ఒకటి తక్కువే వస్తుంది.అంతే...ఆ ముసలిది "అమ్మో...నా రూపాయి పోయిందిరో నాయనో..."అని గట్టిగా అరిచి దభీమని కింద పడిపోయింది.

కాసేపటికి ముసలి దాని కొడుకు పొలం నుంచి ఇంటికి వచ్చాడు.ఇంటి బయట కూర్చున్న పెళ్ళాం తో మా అమ్మ ఎక్కడ ఉంది అని అడిగాడు.దానికి ఆమె లోపల ఉంది. చూడు వెళ్లి అని అంది.వాడు లోపలికి వెళ్ళి చూస్తే, ఇంకేముంది ముసలిది చచ్చిన దాన్ని లెక్క నోరు తెరిచి పడిపోయింది.ఎంత కదిపిన కదల్లేదు.దాంతో వాడు వాళ్ళ అమ్మ చచ్చిపోయిందనుకొని, గట్టిగా ఏడవడం మొదలుపెట్టాడు. వాని పెళ్ళాం మాత్రం ఏమి పట్టించుకోకుండా హాయిగా అరుగు మీద కూర్చుంది ఆమెను చూసి "ఏమే! అత్త చచ్చిపోయిందని బాధ కొంచెం కూడా లేదా నీకు. ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు. కొంచెం ఏడువే అన్నాడు.దానికి ఆమె అప్పుడే ఏమీ ఏడవను.నీ బంధువులంతా వస్తారు కదా అప్పుడు ఏడుస్తాను అని అంది.సాయంకాలనికి బంధువులంతా వచ్చారు.అప్పుడు వాడు పెళ్ళాంతో "ఏమే మన బంధువులంతా వచ్చారు కదా! ఇప్పుడైనా ఏడవ్వేంటే? "అని అడిగాడు.

దానికి ఆమె అప్పుడే ఏమీ ఏడవను.మీ ఊర్లోవాళ్లంతా వస్తారు కదా!అప్పుడు ఏడుస్తాను అని అంది.కాసేపటికి ఊర్లోవాళ్లంతా వచ్చారు.అప్పుడు వాడు పెళ్ళాంతో "ఏమే ఊర్లోవాళ్లంతా వచ్చారు.ఇప్పుడైనా ఏడవ్వేంటే? అని అడిగాడు.దానికి ఆమె అప్పుడే ఏమీ ఏడవను.శవాన్ని ఎత్తుతారు కదా!అప్పుడు ఏడుస్తాను అని అంది.కాసేపటికి ముసలి దాన్ని పాడె మీద పెట్టి పైకి లేపారు.అప్పుడు వాడు పెళ్ళాంతో "ఏమే శవాన్ని కాటికి తీసుకుని వెళుతున్నారు.ఇప్పుడైనా ఏడవ్వేంటే? అని అడిగాడు.

దానికి ఆమె అప్పుడే ఏమీ ఏడవను.శవాన్ని శ్వశానం దగ్గర దించుతారు కదా! అప్పుడు ఏడుస్తాను అని అంది.

కాసేపటికి ముసల్దిన్ని శవాన్ని శ్వశానం దగ్గర దింపారు.అప్పుడు వాడు పెళ్ళాంతో ఏమే శవాన్ని శ్వశానం దగ్గరికి కూడా తెచ్చారు.ఇప్పుడైనా ఏడవ్వేంటే? అని అడిగాడు.

దానికి ఆమె అప్పుడే ఏమీ ఏడవను.శవాన్ని గోతిలోకి దించుతారు కదా అప్పుడు ఏడుస్తాను అని అంది.కాసేపటికి శవాన్ని గోతిలో దించారు.అప్పుడు వాడు పెళ్ళాంతో ఏమే శవాన్ని గోతులోనికి కూడా దించేశారు. ఇప్పుడైనా ఏడవ్వేంటే? అని అడిగాడు.

అప్పుడే ఆమె గోతి దగ్గరికి వెళ్లి ముసల్దాన్ని చూస్తూ "ఓ అత్త! ఇదిగో నీ రూపాయి.. రూపాయి పట్టుకో.ఎవరికి కావాలి నీ బోడి రూపాయి తీసుకో"అని గట్టిగా అరిచి మీదకి విసర కొట్టింది.అంతే... ముసల్ది "ఆ... నా రూపాయి దొరికింది అంటూ ఠక్కున పైకి లేచి కూర్చుంది.

## "చింతకాయంత చిన్నోడు కథ"

సేకరణ : నీలవేణి బీఎస్సీ, మొదటి సంవత్సరం డి.ఆర్.జి, తాడేపల్లిగూడెం.

ఒక ఊరిలో ఒక చింతకాయంత చిన్నోడు వున్నాడు.ఆ చింతకాయంత చిన్నోడికి పేసరగింజంత పెళ్ళముంది. వాళ్లకు ఎలక్కాయంత ఎద్దులు,సేనక్కాయంత పొలము వున్నాయి.ఒకరోజు సింతకాయంత చిన్నోడు సేనక్కాయంత పొలన్ని ఎలక్కాయంత ఎద్దులతో దున్నుతూ వుంటే వంకాయంత వజ్రం దొరికింది.

వెంటనే ఆ చింతకాయంత చిన్నోడు ఆ వంకాయంత వజ్రన్ని తీసుకుని వెళ్లి బీరకాయంత బీరువాలో పెట్టి తాటికాయంత తాళం వేశాడు.

అది చూసిన ఒక దోసకాయంత దొంగోడు ఆ తాటికాయంత తాళం పగులగొట్టి బీరకాయంత బీరువాలో నుంచి వంకాయంత వజ్రన్ని దొంగిలించుకోని వెళ్ళిపోయాడు.అది చూసిన ఒక మునక్కాయంత ముసల్ది వెంటనే పొట్లకాయంత పోలీసు పనసకాయంత ఫోన్లో చెప్పింది.

వెంటనే ఆ పొట్లకాయంత పోలీసు కాకరకాయంత కారు వేసుకుని వచ్చి,ఆ దోసకాయంత దొంగోన్ని పట్టుకున్నాడు.ఆ పొట్లకాయంత పోలీసు, దోసకాయంత దొంగోన్ని, బెండకాయంత బెత్తంతో కొట్టి, జీడికాయంత జైలులో వేసి ఆ వంకాయంత వజ్రన్ని తీసుకుని వెళ్లి చింతకాయంత చిన్నోడికి తిరిగి ఇచ్చేసినాడు.

# "ఉల్లిగడ్డ కథ"

సేకరణ:R. రమా దేవి బీకాం, రెండవ సంవత్సరం DRG–GDC, తాడేపల్లిగూడెం

ఒక ఊరిలో ఒక ఐస్ క్రీమ్,మిరపకాయ,టమోటా,ఉల్లిగడ్డ ఉండేవి.అవి నాలుగు మంచి స్నేహితులు.ఎక్కడికి వెళ్లినా కలిసే తిరిగేవి.హాయిగా ఆడతా,పాడతా,ఎగురుతా,దూకుతా ఆనందంగా ఉండేవి.ఒకరోజు నాలుగు కలిసి స్నానం చేద్దామని మధ్యాహ్నం తుంగభద్ర నదికి వెళ్ళాయి.నాలుగు నీళ్లలో దూకి సరదాగా ఈత కొట్టి సాగాయి.కానీ పాపం నీళ్ళు తగిలీ తగిలీ ఐస్ క్రీమ్ నీళ్లలోనే కరిగిపోయింది. మిగతా మూడు బయటకు వచ్చి చూస్తే ఇంకేముంది.ఐస్ క్రీమ్ లేదు. తమ మిత్రుడు చనిపోయినందుకు బాధతో మిరపకాయ, టమోటా,ఉల్లిగడ్డ వెక్కి వెక్కి ఏడ్చాయి.

ఒకరోజు మిగతా మూడు కొండారెడ్డి బురుజు చూసివద్దామని సరదాగా సాయంకాలం చలిగాలిలో హుషారుగా షికారుకు బయలుదేరారు.అలా వెళుతూ ఉంటే దారిలో బజ్జీలు వేసేవాడు మిరపకాయను చూసి ఠక్కున చేతిలోకి తీసుకుని శనగపిండిలో ముంచి సలసలకాగే వేడివేడి నూనెలో వేసినాడు.పాపం ఆ మిరపకాయ వేడికి తట్టుకోలేక అక్కడికక్కడే చచ్చిపోయింది.తన మిత్రుడు చచ్చిపోయినందుకు బాధతో టమోటా,ఉల్లిగడ్డ వెక్కి వెక్కి ఏడ్చాయి.

ఒకరోజు టమోటా ఉల్లిగడ్డ సినిమా చూద్దామని ఆనంద్ టాకీస్ కు వెళ్లాయి.రెండు టిక్కెట్లు కొనుక్కుని సీట్లో కూర్చుని సంబరంగా సినిమా చూడసాగాయి.అంతలో ఒకడు చీకట్లో చూసుకోక సరిగ్గా టమోటా మీద కూర్చున్నాడు.అంతే పాపం టమోటా కడుపు పగిలి అక్కడికక్కడే చచ్చిపోయింది.తనకు మిగిలిన ఒక మిత్రుడు చచ్చిపోయినందుకు బాధతో ఊల్లుగడ్డ వెక్కి వెక్కి ఏడ్చింది.

అలా ఉల్లిగడ్డ ఏడ్చుకుంటా,ఏడ్చుకుంటా, వెళుతూ ఐస్క్రీమ్ చచ్చినప్పుడు నేను,టమోటా,మిరపకాయ ఏడ్చాము.మిరపకాయ చచ్చిపోతే నేను,టమోటా ఏడ్చాము.టమోటా చచ్చిపోతే నేనొక్కడినే ఏడుస్తున్నాను. మరి రేపొద్దున్న నేను చచ్చిపోతే నా కోసం ఎవరు ఏడుస్తారు" అని ఒకచోట కూర్చుని దిగులుగా బాధపడుతుంది.ఆకాశంలో వెళుతూ ఉన్న పార్వతీ పరమేశ్వరులు అది చూసి ఏమిటి? పాపం ఉల్లిగడ్డ అంత బాధపడుతూవుంది.దానికి ఏమి కష్టమొచ్చిందో,ఏమో" అని హఠాత్తుగా కిందకు దిగినారు.ఉల్లిగడ్డా! ఉల్లిగడ్డా! ఎందుకు అలా ఏడుస్తున్నావు,ఏమిటి నీ బాధ అన్నారు.దానికి ఉల్లిగడ్డ కళ్ళమ్మట కన్నీళ్లు కారితూ ఎక్కి ఎక్కి ఏడుస్తా "ఏముంది స్వామి! ఐస్క్రీం చనిపోతే నేను,టమోటా,మిరపకాయ ఏడ్చాము.మిరపకాయ చనిపోతే నేను,టమోటా ఏడ్చాము.టమోటా చచ్చిపోతే నేనొక్కడినే ఏడ్చాను.మరి రేపొద్దున్న నేను చచ్చిపోతే నాకోసం ఎవరు ఏడుస్తారు.నాకు ఎవరూ లేరే అంటూ బాధగా పరమేశ్వరుడికి చెప్పుకుంది. అది విన్న పరమేశ్వరుడు "అయ్యో పాపం"! అని జాలిపడి, నువ్వు ఏమీ బాధపడకు.ఇప్పటినుంచి ఎవరైతే నిన్ను చంపుతారో వాళ్ళే నీకోసం ఏడ్చేలా వరం ఇస్తున్నాను వెళ్ళు అన్నాడు. అంతే.... ఆరోజు నుండి ఉల్లిగడ్డను ఎవరు కోసినా వాళ్ళ కళ్ళ నుండే బాధతో కన్నీళ్లు కారుతూవున్నాయి.

# “నక్క – సింహం”

సేకరణ: K. అశోక్ ,బీకాం, DRG_GDC, తాడేపల్లిగూడెం.

ఒక పెద్ద అడవిలో ఒక సింహముండేది.అది చాలా ఎత్తుగా,బలంగా వుండేది.దాని గోళ్ళు చాలా వాడిగా వుండేవి.అది ఒకరోజు దారిలో వెళుతూ ఉన్న నక్కను పిల్చి నువ్వు నా దగ్గర పని చెయ్యి.అడవిలో నీకు ఎక్కడైనా సరే ఏనుగు కనబడగానే నాకు వచ్చి చెప్పు.అప్పుడు నేను వెళ్లి దాని తల పగలగొట్టి మెదడు మాత్రం తింటాను.మిగతా శరీరం నువ్వు తిందువు గాని అని చెప్పింది. నక్క సరేనని సంబరంగా ఒప్పుకుంది.

సింహం రెండు పెద్ద బండ్లను తెచ్చి పక్క పక్కన పెట్టి ఆ బండ మీద నుండి ఈ బండ మీదకు,ఈ బండ మీద నుండి ఆ బండ మీదకు దూకి “నా కళ్ళు ఎర్రగైనాయా” అని అడిగింది.నక్క కాలేదు అని అంది. సింహం మళ్లీ ఆ బండ మీద నుండి ఈ బండ మీదకు,ఈ బండ మీద నుండి ఆ బండ మీదకు దూకి “ఇప్పుడు ఎర్రగైనాయా” అని అడిగింది. నక్క ఎర్రగా అయినది.

అయితే నువ్వు వెళ్లి ఎక్కడైనా ఏనుగు ఉందేమో చూసి రాపో అంది.నక్క అడవంతా వెతికి ఒకచోట ఏనుగు కనపడగానే పరుగు పరుగున వచ్చి సింహానికి చెప్పింది.వెంటనే సింహం నక్క వెంబడి వెళ్లి ఏనుగు కనబడగానే దాని మీదకు దూకింది. తన వాడైనా పంజాతో ఏనుగు తల మీద ఒక దెబ్బ బలంగా కొట్టేసరికి దాని తల పగిలి మెదడు బయటికి వచ్చింది.

సింహం నక్కకు ఇచ్చిన మాట ప్రకారం మెదడు తిని శరీరం అంతా నక్కకు ఇచ్చేసింది. ఈ విధంగా కొద్ది రోజులు పోగానే నక్క ఏనుగుల శరీరాలు తినీ తినీ బాగా కొవ్వు ఎక్కింది. నెమ్మదిగా దానికి కళ్ళు నెత్తికి మీదకి ఎక్కాయి.

ఒకరోజు నక్క నేనేమిటి? సింహం దగ్గర పనిచేయడం ఏంటి? అని ఆలోచించింది.అప్పుడు నేనే ఏనుగులను వేటాడి దాని మెదళ్లను తింటాను”అనుకోని దారిలో ఓ కుక్క వెళుతూ ఉంటే పిలిచి నువ్వు నా దగ్గర పని చేయి.అడవిలో ఎక్కడైన నీకు ఏనుగు కనపడగానే నాకు వచ్చి చెప్పు.నేను వెళ్లి దాని తల పగలగొట్టి మెదడు మాత్రం తింటాను.శరీరం అంతా నువ్వు తిందువు గాని అని అంది. కుక్క సరేనని ఒప్పుకుంది.

నక్క కూడా సింహం లాగానే రెండు పెద్ద పెద్ద బండ్లను తెచ్చి పక్కపక్కన పెట్టి ఆ బండ మీద నుండి ఈ బండ మీదకు ఈ బండ మీద నుండి ఆ బండ మీదకు దూకి “నా కళ్ళు ఎర్రగైనాయా?”అని అడిగింది. కుక్క కాలేదంది.నక్క మళ్ళీ ఆ బండ మీద నుండి ఈ బండమీదకు ఈ బండ మీద నుండి ఆ బండ మీదకు దూకి ఇప్పుడు ఎర్రగా అయినాయా అని అడిగింది. కుక్క మళ్ళీ కాలేదంది. అప్పుడు నక్క అలా కాదు అయినయాని అని చెప్పు అని అంది. సరే అని నక్క కళ్ళు ఎర్రగా కాకపోయినా కుక్క అయినాయి అని అంది.”అయితే నువ్వు వెళ్లి ఎక్కడైనా ఏనుగు ఉందేమో చూసి రాపో అని పంపించింది.కుక్క అడవంత వెతికి ఒకచోట ఏనుగు కనబడగానే పరుగు పరుగున వచ్చి నక్కకు చెప్పింది. వెంటనే నక్క కుక్క వెంబడి వెళ్లి ఏనుగు కనపడగానే ఎగిరి దాని మీదకు దూకి ఏనుగు తల పగలగొట్టాలని కాళ్లతో బలంగా బాదసాగింది.

ఎంతైనా నక్క నక్కే... సింహం సింహమే. సింహం లాగా నక్కకు పదునైన గోళ్లు ఉండవు కదా. దాంతో ఏనుగుకేమీ కాలేదు.దానికి తన తల మీద కూర్చుని కొడతా ఉన్న నక్కను చూడగానే పిచ్చ కోపం వచ్చింది. వెంటనే తొండముతో దాన్ని పట్టుకుని గిర గిర గిర తిప్పి,అక్కడే ఉన్న ఒక బండకేసి దభీమని కొట్టింది.
అంతే...ఆ దెబ్బకు నక్క తల పగిలి అక్కడికక్కడే చచ్చిపోయింది.కుక్క "కుయ్యో మొర్రో " అనుకుంటా అడవిలోనికి పారిపోయింది.

# తెలివైన చిలక

సేకరణ:జి.నగేష్ ,బి.ఏ రెండవ సంవత్సరం,DRG GDC,తాడేపల్లిగూడెం

అనగనగా ఒక ఊళ్ళో ఒక బోయవాడు ఉన్నాడు. ఒక రోజు పిట్టలనీ, కుందేళ్ళనీ, ఉడతలనీ పట్టుకోవటానికి అడవికి వెళ్ళాడంట. ఒక రామచిలుక దొరికింది. ఈ పూటకి ఇదే మన ఆహారం, శుబ్బరంగా కోసి కాల్చుకుని తిందామని బొడ్డులో ఉన్న కత్తి తీశాడంట. ఇంతలో ఆ చిలుక "ఓ వేటగాడా, నన్ను తింటే నీకు ఏమొస్తుంది. నేను మాట్లాడే చిలుకని. నన్ను ఏ సంతలోనో, అంగట్లోనో అమ్ముకో. ధనం వస్తుంది." అని సలహా ఇచ్చింది.

వేటగాడు నిజమే అని చిలుకని అమ్ముదామని ఒక కోమటి కొట్టుకు తీసుకెళ్ళాడు. కోమటాయన, "ఈ చిలుక నాకెందుకు ? ఎవరు కొంటారు ? నాకొద్దు తీసుకుపో" అన్నాడంట. అప్పుడు వేటగాడు "షావుకారు గారూ, ఇది అలాంటి ఇలాంటి చిలుక కాదు. దీని బుర్ర నిండా తెలివే, పొట్ట నిండా కబుర్లే. ఇది మీ కొట్లో కనుక ఉంటే మీ వ్యాపారం మూడు పువ్వులూ ఆరు కాయలు. కావాలంటే పరీక్షించుకోండి." అన్నాడంట.సరే అని కోమటాయన దాని మాటలకి ముచ్చట పడి, డబ్బులిచ్చి చిలుకని కొనుక్కున్నాడు. ఇంక చిలుక వచ్చి పోయేవాళ్ళని "అన్నలారా.., తమ్ములారా.., అక్కలారా.., చెల్లెళ్ళారా.., రండి. రండి. మా కొట్లో సరుకు కొనండి. ఉప్పు, పప్పు, చింతపండు ఏదయినా చవక ధరకే" అని పిలుస్తూ అందరినీ ఆకట్టుకునేది. తొందరలోనే చిలుక మూలాన ఆ కొట్టుకి చుట్టుపక్కల మంచి పేరొచ్చింది. దాని తెలివికీ మాటలకీ అందరూ ఆశ్చర్యపోయేవారు. తరచూ వచ్చే కొనుగోలు దారులకి అవసరమయినప్పుడు మంచి మంచి సలహాలిస్తూ అందరికీ తలలో నాలుకలా మారింది.

ఇలా ఉండగా ఒక రోజు తన దుకాణానికి వచ్చిన సుబ్బయ్య అనే రైతు విచారంగా ఉండటం చూసి, చిలుక "సుబ్బయ్యా ఎందుకంత విచారంగా ఉన్నావు. నీకొచ్చిన సమస్య ఏంటి?" అని ఆరా తీసింది. అప్పుడు సుబ్బయ్య "ఏం చెప్పమంటావు. మన రాజు గారి ఉంపుడుగత్తె అయిన సౌదామిని అన్యాయాల గురించి నీకు తెలుసు కదా. నిద్రలో ఎవరు తన కలలోకొస్తే ఆ వ్యక్తి ఆవిడకి వెయ్యి వరహాలు చెల్లించాలని కొత్త చట్టం తెచ్చింది. దాన్ని వంక పెట్టుకుని రోజుకొకరి పేరు చెప్పి డబ్బు వసూలు చేస్తుంది. మొన్న రాత్రి నేను ఆవిడ కలలోకొచ్చానంట. సాయంత్రం లోపు వెయ్యి వరహాలు జమ చెయ్యాలంట. అంత ధనం నా దగ్గర ఎక్కడిది" అన్నాడు.

చిలుక ఆ సౌదామిని కి బుద్ధి చెప్పాలని, “ఆ వెయ్యి వరహాల గురించి నువ్వేమీ బాధపడకు. నేను చూసుకుంటాను.” అని చెప్పి సౌదామిని భవనం దగ్గరికి సుబ్బయ్య, మిగిలిన అందరితో పాటు చిలుక కూడా వచ్చింది. సౌదామిని సుబ్బయ్యని “వెయ్యి వరహాలూ తెచ్చావా ?” అని నిలదీయగానే, చిలుక “అదేమిటి నిన్న రాత్రే సుబ్బయ్య నీకు ఇవ్వవలసిన రొక్కం మొత్తం కలలో ఇచ్చేశాడంట కదా.” అని సమాధానం చెప్పింది. సౌదామిని ఆశ్చర్య పోతూ “కలలో ఇచ్చింది నేనెలా తీసుకోగలను ? నాకు కావలసింది నిజమయిన వరహాలు” అంది. అప్పుడు చిలక, “నీకు నిద్రలో వచ్చే కల ఒక భ్రమ మాత్రమే,అలాంటప్పుడు నీకు నిజం వరహాలు ఎందుకు ఇవ్వాలి. ఇంతటితో సరి.” అంది. అక్కడ ఉన్న అందరూ చిలుక చెప్పిందే న్యాయం అన్నారు. ఈ దెబ్బతో సౌదామినికి తల కొట్టేసినట్టు అయిపోయింది.

ఇంత అవమానం చేసిన చిలుకని ఎలాగయినా చంపాలని నిర్ణయించుకున్న సౌదామిని, బోలెడు డబ్బులిచ్చి చిలుకని కోమటాయన దగ్గర నుంచి కొనేసి పనిమనిషికి ఇచ్చి “ఒసేయ్, నేను స్నానానికి వెళ్తున్నాను. వచ్చే సరికి ఈ చిలుకని ముక్కలు ముక్కలుగా కోసి కూర వండు.తిందాం” అని పురమాయించిందంట. సరే అని పనిమనిషి కూర సరంజామా అంతా సిద్ధం చేసుకుని, పంజరం తలుపు తీసి చిలుకని పట్టుకునేలోపే అది తుర్రుమని ఎగిరిపోయింది. పనావిడ భయపడి, ఇప్పుడు చిలుక ఎగిరిపోయిందని చెపితే, ఈవిడ నా తోలు తీసేస్తుంది. ఇప్పుడెలాగా ? అని ఆలోచించి అక్కడ అప్పుడే చచ్చిన ఒక ఎలుక ఉంటే దాన్ని తెచ్చి వండేసిందంట.

లొట్టలేసుకుంటూ తింటున్న సౌదామినిని తిరిగొచ్చిన చిలుక “నువ్వు తినేది నన్ను కాదు. చచ్చిన ఎలుకని, నువ్వు తినేది చిలుకని కాదు. ఎలుకని” అని ఏడిపించింది. బాధ తన్నుకొచ్చిన సౌదామిని, “ఛీ..ఛీ.. ఈ చిలుక ఇంకా బతికే ఉంది. దీనివల్ల నా పరువు పోయింది. ఆదాయం పోయింది. ఇంక బతికి అనవసరం.” అనుకుని అమ్మవారి గుడికెళ్ళి, “తల్లీ ఇంక నేను ఉండి లాభం లేదు. నన్నూ నీ దగ్గరికే తీసుకెళ్ళిపో” అని మొర పెట్టుకుంది. అప్పుడు అమ్మవారు “సరే ఇంతగా ప్రాధేయపడుతున్నావు కాబట్టి, ఇంటికెళ్ళి నీ డబ్బు మొత్తం బీద సాదలకి పంచిపెట్టి, గుండు కొట్టించుకుని సున్నం బొట్లు పెట్టించుకుని రా. నిన్ను బొందితోనే స్వర్గానికి పంపుతాను” అందంట.

సౌదామిని ఎంతో సంతోషించి దేవత చెప్పినట్టే, తన సంపద అంతా అందరికీ పంచిపెట్టి, గుండు కొట్టించుకుని గుడికి వచ్చింది. అప్పుడు అమ్మవారు, “మంచి పని చేశావు. ఇప్పుడు ఆ గడకర్రలకి కట్టిన ఉట్టిని ఎగిరి అందుకో తర్వాత నిన్ను స్వర్గానికి పంపుతాను” అంది. సౌదామిని ఎంత సేపు ఎంత ఎగిరినా ఆ ఉట్టి మాత్రం అందలేదంట. అప్పుడు అమ్మవారి విగ్రహం వెనక నుంచి అప్పటి వరకూ దేవతలా మాట్లాడుతున్న చిలుక ఎగురుకుంటూ వచ్చి, “ఉట్టికి ఎగరలేని దానివి. స్వర్గానికి ఎగురుతావా? నువ్వు ఉట్టికే ఎగరలేవు. స్వర్గానికి ఎగురుతావా? ఇప్పుడయినా ఇవరమొచ్చిందా.”' అని హేళన చేసింది.

ఆ తర్వాత నుంచీ సౌదామిని ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా మంచి బుద్ధితో జీవించింది.

# మిరియాలబుడతడు

సేకరణ:P. సౌమ్యBHC, రెండవ సంవత్సరం,తాడేపల్లిగూడెం

అనగనగా ఒక ఊళ్ళో ఒక మహారాజు ఉన్నాడంట. అతనికి ఏడుగురు కొడుకులు. ఒక రోజు ఏడుగురూ వేటకెళ్ళారు. అక్కడ అడవిలో ఒక పెద్ద పులి అందరినీ మింగేసింది. తన కొడుకులని పెద్దపులి తినేసిందని తెలిసి రాజు ఎంతో దుఖించాడు. అప్పుడు మహా మంత్రి "రాజా పులి కడుపులో ఉన్న ఏడుగురు కొడుకులనీ తిరిగి బతికించటానికి ఒక దారి ఉంది. మనం ఒక మిరియాల బుడతడిని సృష్టించాలి. ఆ మిరియాల బుడతడు మీ పుత్రులని తిరిగి తీసుకురాగలడు" అన్నాడు.

మహారాజు ఎంతో సంతోషించి, వెంటనే మిరియాల బుడతడిని సృష్టించమని ఒక సాధువుని పురమాయించాడు. అప్పుడు ఆ సాధువు ముంత కింద ముంత, ముంత కింద ముంత ఏడు ముంతలు పెట్టించి అందులో అడుగు ముంతలో పెరుగు, మిరియాలు ఉంచాడు. సరిగ్గా ఏడు రోజుల తర్వాత ఆ ముంతలన్నీ తీసి అడుగు ముంతలో చూస్తే అందులో ఒక అనగనగా ఒక ఊళ్ళో ఒక మహారాజు ఉన్నాడంట. అతనికి ఏడుగురు కొడుకులు. ఒక రోజు ఏడుగురూ వేటకెళ్ళారు. అక్కడ అడవిలో ఒక పెద్ద పులి అందరినీ మింగేసింది. తన కొడుకులని పెద్దపులి తినేసిందని తెలిసి రాజు ఎంతో దుఖించాడు. అప్పుడు మహా మంత్రి "రాజా పులి కడుపులో ఉన్న ఏడుగురు కొడుకులనీ తిరిగి బతికించటానికి ఒక దారి ఉంది. మనం ఒక మిరియాల బుడతడిని సృష్టించాలి. ఆ మిరియాల బుడతడు మీ పుత్రులని తిరిగి తీసుకురాగలడు" అన్నాడు.

మహారాజు ఎంతో సంతోషించి, వెంటనే మిరియాల బుడతడిని సృష్టించమని ఒక సాధువుని పురమాయించాడు. అప్పుడు ఆ సాధువు ముంత కింద ముంత, ముంత కింద ముంత ఏడు ముంతలు పెట్టించి అందులో అడుగు ముంతలో పెరుగు, మిరియాలు ఉంచాడు. సరిగ్గా ఏడు రోజుల తర్వాత ఆ ముంతలన్నీ తీసి అడుగు ముంతలో చూస్తే అందులో ఒక మిరియాల బుడతడు ఉన్నాడు.

అప్పుడు రాజు, మిరియాల బుడతడితో "బాబూ మీ అన్నలు ఏడుగురినీ అడవిలో పెద్దపులి మింగేసింది. వారిని బతికించటం నీ చేతుల్లోనే ఉంది." అన్నాడు. మిరియాల బుడతడు "నాన్నగారూ, అన్నల గురించి మీరేమీ దిగులుపడకండి. నేను క్షేమంగా తీసుకొస్తాను" అని కత్తి పట్టుకుని అడవికి బయలుదేరాడు.

రాజు గారి కొడుకులని మింగిన పెద్దపులి ఒక చెట్టు కింద నిద్ర పోతుంది. మిరియాల బుడతడు పులిని చూసి "దీని ముందు కాళ్ళు నరికితే మా అన్నల చేతులు తెగిపోతాయి. వెనక కాళ్ళ మీద నరికితే అన్నల కాళ్ళు పోతాయి.దీని తల నరికితే మా అన్నల తలలు తెగిపోతాయి.ఇంకెలాగా?" అని ఆలోచించి చివరికి దాని తోక తెగ్గోశాడంట.

దెబ్బకి ఏడుగురు రాకుమారులూ వెనక నుంచి బిల బిలా అంటూ బయటికొచ్చారు. తమని రక్షించిన మిరియాల బుడతడిని అన్నలు ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్ళారు. రాకుమారులు తిరిగొచ్చినందుకు మహారాజు, రాజ్యంలోని ప్రజలూ ఎంతో సంతోషించారు.

# రవీంద్రనాథ్ ఠాగూర్

**Collected by Dr.Gundluru VEnkata RAmana**
**Lecturer in Telugu**
S.Ch.VPMR Govt.Degree College
Ganapavaram,WG Dt-AP

## రవీంద్రుని జీవితం సంక్షిప్త పరిచయం

- జననం: 1861 మే 7.
- తండ్రి మహర్షి దేవేంద్రనాథ టాగూరు, తల్లి శారదాదేవి.
- 15 మంది సంతతిలో పద్నాలుగో బిడ్డ, ఎనిమిదవ పుత్రుడు.
- రచనారంభం: 1873.
- ప్రథమ పద్య కావ్య ప్రచురణ: 1878.
- మృణాళినీదేవి తోవివాహం: 1883.
- మృణాళినీదేవి మరణం: 1902.
- శాంతినికేతన్ స్థాపన: 1901 డిసెంబరు.
- గీతాంజలికి నోబెల్ బహుమతి: 1913 నవంబరు.
- విశ్వభారతి స్థాపన: 1921 డిసెంబరు.
- మరణం: 1941, ఆగస్టు 7.
- ఆత్మకథ: మై రెమినిసెన్సెస్

భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి, **రవీంద్రనాథ్ ఠాగూర్** లేదా **రవీంద్రనాథ టాగూరు** (*Ravindranath Tagore*, English: Rabindranath Tagore నించి (బంగ్లా లో "బ" ఇతర భారత భాషలు లో "వ"); Bengali: রবীন্দ্রনাথ ঠাকুর *రోబీంద్రోనాథ్ ఠాకూర్*) (మే 7, 1861 – ఆగస్టు 7, 1941). ఠాగూర్ గానూ, రవీంద్రుని గాను ప్రసిద్ధుడైన ఈయన తన **గీతాంజలి** కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి.

వంగదేశంలో 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మించాడు. ఇతని బాల్యం చాలా చోద్యంగా గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవాడు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించేవాడు. కథలంటే చెవి కోసుకొనేవాడు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగాడు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహలపడేవాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ రెండవ సోదరుడు సత్యేంద్రనాథ్ ఠాగూర్ , మొట్ట మొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ లో నియమితుడైన మొదటి భారతీయుడు.

రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవాడు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవాడు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవాడు. కాళిదాసు, షేక్‌స్పియర్ రచనలు చదివాడు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష పట్ల అభిమానం పెంచుకొన్నాడు.

రవీంద్రుడు ఇంగ్లాండులో ఒక పబ్లిక్ స్కూలులో చేరి, ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని ఆంగ్ల సాహిత్యంపై అభిరుచి పొంచుకొన్నాడు. సాహితీపరుల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలకు, సంగీత కచేరీలకు వెళ్లి, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలు బాగా ఆకళించుకొన్నాడు. తన అనుభవాలను భారతికి లేఖలుగా వ్రాసేవాడు. రవీంద్రుడు ఇంగ్లండులో వుండగానే *భగ్న హృదయం* అనే కావ్యాన్ని రచించాడు. అయితే ఇంగ్లండులో పద్దెనిమిది మాసాలు వుండి ఏ డిగ్రీనీ సంపాదించకుండానే స్వదేశానికి తిరిగి వచ్చాడు.ఆ తర్వాత 1883 డిసెంబరు 9 న మృణాలిని దేవీని వివాహమాడాడు.

రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించాడు. ఆయన రచించిన *సంధ్యాగీత్* కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించాడు. రవీంద్రుడు రచించిన భక్తిగీతాలను తండ్రి విని, వాటి ప్రచురణ కవసరమయిన డబ్బు ఇచ్చేవాడు. ఆ తరువాత రవీంద్రుడు *విర్ఘరేర్ స్వప్న భంగ, సంగీత ప్రభాత* అనే కావ్యాలను రచించాడు.

రవీంద్రుని రచనలలో *గీతాంజలి* చాల గొప్పది. రవీంద్రుడు తాను బెంగాలీ భాషలో రచించిన భక్తిగీతాలను కొన్నింటిని ఆంగ్లంలోనికి అనువదించి *గీతాంజలి* అని పేరు పెట్టాడు. అది అనేక ప్రపంచ భాషలలోనికి అనువదించబడింది. ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం

గీతాంజలిలోని ముఖ్యాంశం. 1913 వ సంవత్సరంలో సాహిత్యానికి సంబంధించి రవీంద్రుని గీతాంజలికే నోబెల్ బహుమతి లభించింది. విశ్వకవి అనే బిరుదును సాధించి పెట్టింది. ఆసియా ఖండంలో మొదటిసారి నోబెల్ బహుమతి పొందిన వ్యక్తి. గీతాంజలి వెలువడిన తరువాత అన్ని దేశాలవారు రవీంద్రుని గ్రంథాలను చదవడం ఆరంభించారు.

రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన ఋషుల గురుకులాల తరహాలోనే శాంతినికేతన్‌గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్న పిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లో భోజనం చేసేవారు. ప్రాతఃకాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శుభ్రపరచుకొని స్నానం చేయడం, ప్రార్థన చేయటం, నియమిత వేళలలో నిద్ర పోవటం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలకడం, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం వారికి నేర్పేవారు. 1919 లో కళా భవన్ ను ఆయన స్థాపించాడు. ఇక్కడ విద్యార్థులు విభిన్న కళలను నేర్చుకునేవారు.

గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమని రవీంద్రుడు భావించాడు. అందుకై శ్రీ నికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేసేవాడు. రవీంద్రుడు మొదట *వాల్మీకి ప్రతిభ* అనే నాటకాన్ని రచించాడు. ఆ తరువాత అమల్ అనే పిల్లవాణ్ణి గురించి పోస్టాఫీసు అనే నాటకం వ్రాశాడు. రవీంద్రుడు రచించిన చిత్రాంగద నాటకం ఆయనకు మంచిపేరు తెచ్చింది. *ప్రకృతి – ప్రతీక* అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించాడు. రవీంద్రుడు కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటిర్‌పూజ మొదలగు అనేక శ్రేష్ఠమయిన నాటకాలు రచించాడు. మతాలు వేరైనా పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలి అనే సాంఘిక ప్రయోజనం, ఉత్తమ సందేశం మిళితమైన "గోరా" నవల రవీంద్రునికెంతో పేరు తెచ్చింది.

రవీంద్రనాథ టాగోరు డెబ్బై ఏళ్ళ ప్రాయంలో చిత్రకళా సాధనను ప్రారంభించాడు. ఆయన వేసిన చిత్రాలు లండను, ప్యారిస్, న్యూయార్కు మొదలగు నగరాలలో ప్రదర్శించబడ్డాయి. ఆయన దాదాపు రెండు వేల చిత్రాలను గీశాడు.రవీంద్రుడికి సంగీతమంటే మిక్కిలి ప్రీతి. ఆయన బెంగాల్ జానపద గీతాలను, బాఫుల్ కీర్తనలను విని ముగ్ధుడయ్యేవాడు. ఆయన స్వయంగా గాయకుడు. భారతీయ సంగీతంలో రవీంద్ర సంగీతం అనే ప్రత్యేక శాఖను ఏర్పరచిన వాడు రవీంద్రుడు.

రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడాడు. పృథ్వీరాజు పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్బంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖపాత్ర వహించాడు. జాతీయ నిధికి విరాళాలు వసూలు చేశాడు. రవీంద్రనాథ టాగోర్ 1896లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన **వందేమాతరాన్ని** ఆలపించాడు. రవీంద్రుడు వ్రాసిన "**జనగణమణ**" ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం", "జనగణమన" లపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి "**జనగణమన**" దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న *జనగణమనను* జాతీయ గీతంగా *వందేమాతరంను* జాతీయ గేయంగా ప్రకటించాడు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసాడు.

గీతాంజలి రవీంద్రునికి కవిగా ప్రపంచఖ్యాతిని తెచ్చిపెట్టింది. ఈ కావ్యంలోని ఈ కింది గీతం మహాత్మాగాంధీకి మిక్కిలి అభిమాన పాత్రమైంది.ఈ మంత్రములు జపమాలలు విడిచిపెట్టు తలుపులన్నింటినీ బంధించి ఈ చీకటిగదిలో ఎవరిని పూజిస్తున్నావు? కళ్ళు తెరచి చూడు. నీవు ఆరాధించే దేవుడు నీ ఎదుట లేడు! ఎచ్చట రైతు నేలను దున్నుతున్నాడో, ఎచ్చట శ్రామికుడు రాళ్ళు పగులగొట్టుతున్నాడో,అక్కడ ఆ పరమాత్ముడున్నాడు.వారితో ఎండలో, వానలో ధూళి ధూపరితములైన వస్త్రములలో ఉన్నాడు. నీవు కూడా నీ పట్టు పీతాంబరములు ఆవల పెట్టి ఆనేల మీదికి పదా...

***"Where the mind is without fear***
*Where the mind is without fear and the head is held high;*
*Where knowledge is free;*
*Where the world has not been broken up into fragments by narrow domestic walls;*
*Where words come out from the depth of truth;*
*Where tireless striving stretches its arms towards perfection;*

*Where the clear stream of reason has not lost its way into the dreary desert sand of dead habit;*
*Where the mind is led forward by thee into ever-widening thought and action—into that heaven of freedom, my Father, let my country awake.*"

**దీనికి తెలుగు అనువాదం:**

**"ఎక్కడమనస్సు నిర్భయంగావుంటుందో,**

**ఎక్కడ మానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,**

**ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,**

**ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో,**

**ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో,**

**ఎక్కడ విరామమైన అన్వేషణ, పరిపూర్ణత వైపు చేతులుచాస్తుందో,**

**ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుటెడారిలోఇంకిపోదో,**

**తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో-ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కొంచేట్టు అనుగ్రహించు"**

తన జీవితంపై రవీంద్రుని ప్రభావమెంతో ఉన్నదని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా చెప్పుకొన్నాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ, ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. మాతృభూమి, మానవసంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, 1941 ఆగష్టు 7న మరణించాడు.

## Important days of May 2023: International/World

Collected by Dr.G.Venkata Rao
Lecturer in Social Work
S.Ch.VPMR Govt.Degree College
Ganapavaram,WG Dt-AP

| Date | Events |
|---|---|
| 1st May | May Day |
| | Maharashtra Din |
| 3rd May | Press Freedom Day |
| 4th May | Coal Miners' Day |
| | International Firefighter's Day |
| 7th May | World Athletics Day |
| | Rabindranath Tagore Jayanti |
| 8th May | World Red Cross and Red Crescent Day |
| | World Thalasemmia Day |
| 11th May | National Technology Day |
| 12th May | International Nurse Day |
| 15th May | International Day of Families |
| 17th May | World Telecommunication Day |
| | World Hypertension Day |
| 18th May | World AIDS Vaccine day |
| | International Museum Day |
| 21st May | National Anti- Terrorism Day |
| 22nd May | International Day for Biological Diversity |
| 28th May | International Day of Action for Women's Health |
| 31st May | Anti-Tobacco Day |

Some days hold significance on national and important international days in May. Here in this table, we have shared a list of all the important days in May 2023. Check out the table that lists all the special days and events and ace any competitive exam.

| Date | Events |
|---|---|
| 4th May | International Fire fighter's Day |
| 8th May | World Red Cross and Red Crescent Day |
| | World Thalasemmia Day |
| 12th May | International Nurse Day |
| 15th May | International Day of Families |
| 17th May | World Telecommunication Day |
| | World Hypertension Day |
| 18th May | World AIDS Vaccine day |
| | International Museum Day |
| 21st May | National Anti- Terrorism Day |
| 28th May | International Day of Action for Women's Health |

Important days of May 2023: List of National Events

Some important days in May in India celebrated on a regional or national level have been listed below in the table. Candidates must be aware of all the special occasions celebrated in India in May , as these can be asked in any competitive/government exam.

| Date | Events |
|---|---|
| 1st May | May Day |
| | Maharashtra Din |
| 3rd May | Press Freedom Day |
| 4th May | Coal Miners' Day |
| 7th May | Rabindranath Tagore Jayanti |
| 8th May | World Red Cross and Red Crescent Day |
| 11th May | National Technology Day |
| 17th May | World Hypertension Day |
| 18th May | World AIDS Vaccine day |
| | International Museum Day |
| 21st May | National Anti- Terrorism Day |
| 28th May | International Day of Action for Women's Health |
| 31st May | Anti-Tobacco Day |

## Important Days in May 2023 - Details

Let's discuss the numerous events and festivities in the month of May. Here, we have discussed the details of some of the most important days in May 2023.

**Labour Day (1st May)**

Labour Day is one of the most important days in May, and it is observed worldwide. In India, Labour Day is known as Antarrashtriya Shramik Diwas or Kamgar Din. On this day, the accomplishments of workers and labour unions around the world are celebrated.

**Laughter Day (3rd May)**

Every year on the first Sunday in May, World Laughter Day is observed. This is one of the most important days in May because it emphasises the importance of remaining happy no matter what. On this day, people gather to celebrate their joy.

**Coal Miner's Day (4th May)**

Every year on May 4th, Coal Miner's Day is observed to honour coal miners worldwide. Coal mining is a difficult and potentially fatal occupation, and Coal Miner's Day is marked as a day to bring attention towards this industry.

**World Athletics Day (7th May)**

On May 7th, World Athletics Day is observed to raise youth awareness in schools and institutions and to promote athletics as a fundamental sport. This is one of the most important days in May because it encourages people to participate in sports and games.

Rabindranath Tagore's Birth Anniversary (7th May)

Every year on May 7th, Rabindranath Tagore's birthday is commemorated. On the same date in 1861, he was born in Kolkata. Among other things, he was a well-known Indian artist and writer. In 1913, he was awarded the Nobel Prize in Literature.

**World Red Cross Day (8th May)**

World Red Cross Day, one of the most important days in May, commemorates the birth anniversary of the Red Cross's founder, Henry Dunant. On this day, the Red Cross raises awareness about its global initiatives.

**National Technology Day (11th May)**

National Technology Day is one of the most important days in May because it emphasises the importance of science in our daily lives and encourages children to pursue science as a career. It is the appropriate time to introduce people to technology and its many wonders.

**International Nurses Day (12th May)**

Every year on May 12th, International Nurses Day is observed to honour nurses' contributions to societies all over the world. Nurses are the primary carers and should be recognised and respected for their efforts. As a result, this is one of the most important days in May that honours all nurses worldwide.

**Mother's Day (14th May)**

Every year on the second Sunday in May, the world celebrates Mother's Day to honour mothers everywhere. In 1907, Anna Jarvis proposed the idea of commemorating mothers and motherhood. This is one of the many special days in May 2023 when people can tell their mothers how wonderful they are.

**World Hypertension Day (17th May)**

On World Hypertension Day, people learn about hypertension and its causes. This day is considered one of the most important days in May because it raises awareness about a health condition that claims many lives each year. World Hypertension Day was established by the World Hypertension League.

**World No Tobacco Day (31st May)**

World No Tobacco Day, one of the most important days in May, promotes the message of quitting smoking. Tobacco is the leading cause of death in many parts of the world, and an annual campaign like World No Tobacco Day can help encourage people to quit smoking and put their health first.

Mnemonic to Remember the Important Days of May

The candidate who find it hard to retain the dates and let alone background behind those, well, you have a perfect way out for this. Here we have a table of menomnics that can help you to remember the major events in no time.

Labour in Press office has decreased due to diverse set of Technology used, helped in telecommunication.


1st MAY
HAPPY LABOUR DAY
adda 247